ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 16 ఆగస్టు 2017
16 పేజీలు



కొత్తగూడెం ప్రగతి మైదానంలో జెండా ఎగురవేస్తున్న మంత్రి పద్మారావు



ప్రసంగిస్తున్న మంత్రి పద్మారావు

జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతున్నాం

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి పద్మారావు

సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శం

కొత్తగూడెం

మహనీయుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి టి.పద్మారావు గౌడ్ అన్నారు. కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ మహనీయుల పట్టుదల, త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని.. బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కొత్త జిల్లాగా ఏర్పడిన భద్రాద్రికొత్తగూడెంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల ముందుంచటం తన కర్తవ్యంగా భావిస్తున్నట్లు మంత్రి పద్మారావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధికి అమలుచేస్తున్న కార్యక్రమాల ప్రగతిని వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

★ మిషన్ కాకతీయ: మిషన్ కాకతీయ ఒకటి, రెండు, మూడు దశలలో 1,159

మిగతా 15వ పేజీలో

★ నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించే కేంద్ర రిజర్వు పోలీసు బెటాలియన్ ఏర్పాటుకు జిల్లాలో శంకుస్థాపన పూర్తయ్యింది.

“జిల్లాకు మొదటి, రెండు దశల్లో 5,963 ఇళ్లు మంజూరయ్యాయి. వచ్చే దసరా పండుగ నాటికి వేయి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం.”

“మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అన్నదాతకే. ప్రస్తుత ఖరీఫ్ సీజనులో 4,370 క్వింటాళ్ల వివిధ రకాల పంట విత్తనాలను రైతులకు రాయితీపై అందజేశాం.”





కొత్తగూడెం ప్రగతి మైదానంలో విద్యార్థుల ప్రదర్శన

జనగణమన పరవశం.. మధ్య పేజీల్లో

వర్షపాత లెక్కలు

“ఖమ్మం జిల్లాలో 21 మండలాలు ఉన్నాయి. ప్రతి మండలంలోనూ వర్షపాతం నమోదు చేసే పరికరాలున్నాయి. ప్రతి రోజు ఉదయం 8.30 గంటల సమయంలో వీటిని నమోదు చేస్తున్నారు. మి.మీ.లో ఎంత వర్షపాతం నమోదైందీ వెల్లడిస్తున్నారు.”

“భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాలున్నాయి. వీటిలో 17 మండలాల్లోనే వర్షపాతం నమోదు పరికరాలున్నాయి. కొత్తగా ఏర్పడిన 6 మండలాల్లో పరికరాలు లేవు. ఫలితంగా పూర్వ మండల లెక్కలే ఆవిర్భావ మండలాలకు వర్తింపజేస్తున్నారు.”

పాత మండలాల గణాంకాలే కొత్త వాటికీ వర్తింపు

అశాస్త్రీయ నమోదుతో అన్నదాతలు నష్టపోయే ప్రమాదం



ఈనాడు, ఖమ్మం

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో వర్షపాత నమోదులో అశాస్త్రీయంగా కొనసాగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వర్తమానంలో నిర్ణయాలు తీసుకోకుంటే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. పూర్వ ఖమ్మం జిల్లా 41 మండలాలతో విస్తరించింది. ఖమ్మం నుంచి విడివడి భద్రాద్రి 23 మండలాలతో ఆవిర్భవించింది. ఇందులో 6 కొత్త మండలాలు ఏర్పడ్డాయి. పాలన సౌలభ్యం, క్షేత్ర స్థాయి పర్యటనలు, తనిఖీలు, పర్యవేక్షణలకు అనుగుణంగా ఉంటుందన్న కోణంలో ప్రభుత్వం జిల్లా, మండలాల పునర్విభజనకు ఉపక్రమించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం రెండు జిల్లాలుగా దర్శనమిస్తుంది. అయితే వర్షపాత లెక్కల నమోదు విషయంలోనే చిక్కువచ్చింది. రెండు జిల్లాల్లో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న సాగు చేస్తున్న రైతులకు ప్రస్తుతం వర్షపాతం నమోదు రూపంలో కొత్త ఇబ్బంది ఎదురవుతోంది. ఇప్పుడే మేలుకొని చర్యలకు ఉపక్రమిస్తే అన్నదాతకు ముందుముందు మేలు చేసినవారవుతారు. భద్రాద్రికొత్తగూడెం

మిగతా 2వ పేజీలో

పాల్వంచలోని శ్రీనివాసకాలనీ గుట్ట వద్ద రోడ్డుపైకి చేరిన వ్యర్థాలు



చెత్త ఉత్తగా పోదు

జిల్లాలోని ఏ పురపాలకంలో అందుబాటులో లేని రీసైక్లింగ్

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే

‘చెత్త చెత్తకాదు... సద్వినియోగం చేస్తే మళ్లీ ఉపయోగపడుతుంది.. చెత్తను తగ్గిద్దాం.. మళ్లీ వినియోగిద్దాం.. చెత్తపై సమరం సాగిద్దాం..’ ఇదీ రాష్ట్ర వ్యాప్తంగా పురపాలకంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల కాలర్ ట్యూన్. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు పురపాలకాల పరిధిలో ఎక్కడా చెత్తను మళ్లీ వినియోగిస్తున్న దాఖలాలు లేవు. అధికారులు

మిగతా 2వ పేజీలో

భద్రాద్రిలో నాలుగు పురపాలకాలు కలిపి ఇలా..

మొత్తం వార్డులు: 99	మురికి వాడలు: 200పైగా
పట్టణ రహదారులు:	410 కిలోమీటర్ల మేర
శాశ్వత, ఒప్పంద కార్మికులు:	526 (ఏళ్లుగా ఈ సంఖ్య ఇలానే ఉంది)
నెలకు పారిశుద్ధ్య నిర్వహణకు అయ్యే వ్యయం:	సుమారు రూ. 42.05 లక్షలు

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా పరమేశ్వరీ: లై
పూర్ణ: జయ జానకి నాయక
విశ్వరూప: నక్షత్రం
మహేశ్వరీ: నేనే రాజు నేనే మంత్రి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: నేనే రాజు నేనే మంత్రి
శాంతి: లై

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	74
రిటైల్ ధర	88
చికెన్ విత్ స్కిన్	123
చికెన్ స్కిన్‌లెస్	145

భద్రాద్రి రామాలయం వేళలు



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహస్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

శాశ్వత సేవలు(పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

వర్ష‘పాత’ లెక్కలు

(మొదటిపేజీ తరువాయి) జిల్లాలోని కేవలం 17 మండలాల్లోనే వర్షపాత నమోదు కేంద్రాలున్నాయి. కొత్తగా ఆవిర్భవించిన మండలాల్లో వీటిని ఇంకా బిగించలేదు. లెక్కలు నమోదు చేయడం లేదు. దాంతో వాతావరణ అనుకూల పరిస్థితులు అంచనా వేయడంలో తప్పులు దొర్లే అవకాశాలు ఉన్నాయి.

పరిహారంపై ప్రభావం..

వాతావరణ పరిస్థితులు, సాధారణ వర్షపాతం, పడిన వర్షపాతం వివరాల ఆధారంగానే పంట నష్ట పరిహారం, బీమా అందుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. కొన్ని పంటలకు గ్రామం యూనిట్‌గా, మరికొన్ని పంటలకు మండలం యూనిట్‌గా నష్ట పరిహారం చెల్లిస్తున్నారు. వరి పంటను గ్రామ యూనిట్‌గా, మిగతా పంటలు మండల యూనిట్‌గా నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏ మండలానికా మండలంలో వర్షపాత నమోదు తప్పనిసరి. ఉదాహరణకు చంద్రుగొండ మండల కేంద్రంలో వర్షం అధికంగా కురిస్తే ఆ వర్షపాతం చంద్రుగొండ మండలంతోపాటు కొత్తగా ఏర్పడిన అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందుతుంది. రెండు చోట్లా సమంగా వర్షపాతం నమోదు చేసుకున్నట్లు ఆ గణాంకాలు చూపిస్తాయి. అయితే చంద్రుగొండలో వర్షం కురిసినపుడు అన్నపురెడ్డిపల్లి మండలంలో కురవకపోవచ్చు. అన్నపురెడ్డిపల్లిలో కురిసినపుడు చంద్రుగొండలో కురవకపోవచ్చు. ఈ రెండు మండలాలకు ఒకేచోట వర్షపాత నమోదు కేంద్రం ఉండటం వల్ల ఈ వ్యత్యాసాన్ని గుర్తించలేం. కొత్తగూడెం పరిధిలోనూ అదే పరిస్థితి. వీటన్నింటి సమస్యలకు తక్షణ పరిష్కారం కొత్త మండలాల్లోనూ వర్షపాత నమోదు పరికరాలను బిగించడం. ఆ దిశగా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపించాల్సిన అవసరం ఉంది.

ఉభయ జిల్లాలోనూ సాధారణ వర్షపాతం కంటే పడిన వర్షపాతం అధికంగా నమోదవుతుంది. క్షేత్ర స్థాయిలో మాత్రం గత 30 రోజుల్లో కేవలం 06 రోజుల్లోనే జిల్లాలో వర్షం కురిసింది. కురిసిన చోటే ఎక్కువగా వర్షపాతం నమోదవుతుంది. ఒక మండల కేంద్రంలో వర్షం ఎక్కువ కురిసి మిగతా మండలాల్లో వర్షం సరిగా కురవకున్నా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసిందన్న లెక్కలు ప్రభుత్వానికి వెళ్లాయి. గత అనుభవాలను తీసుకుంటే సుమారు 24 రోజులు ఉభయ జిల్లాలో వర్షం జాడలేదు. కానీ జులై మాసంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు చేసుకోవడం విశేషం. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జూన్ 1వ తేదీ నుంచి ఆగస్టు 14వ తేదీ వరకు పడాల్సిన జిల్లా సరాసరి సగటు వర్షపాతం 603.1 ఎంఎం., పడిన వర్షపాతం 669.7ఎంఎం. అంటే అధిక వర్షపాతం కురిసినట్లు. ఖమ్మం జిల్లా సరాసరి సగటు సాధారణ వర్షపాతం 491.3 ఎంఎంలు, పడిన జిల్లా సగటు వర్షపాతం 537.7 ఎంఎంలు. ఈ లెక్కన జిల్లాలో ఏ మండలంలో కరవులేనట్లు లెక్క.

పంట	సాధారణ విస్తీర్ణం(హె.)		సాగువిస్తీర్ణం(హె.)	
	ఖమ్మం	భద్రాద్రి	ఖమ్మం	భద్రాద్రి
వరి	62,154	1,10,615	14,018	41,370
మొక్కజొన్న	4,364	11,912	2,930	12,467
కంది	2,008	3,572	1,677	3,490
పెసర	8,268	1,055	8,912	1,210
మిరప	19,617	-	1,760	-
పత్తి	1,00,379	1,34,382	1,04,532	1,45,147
ఇతరం	39,137	54,991	9,804	46,600
మొత్తం	2,35,927	3,16,527	1,43,633	2,50,285

గ్రామానికో పరికరం మంచిదే(మో)?

వర్షపాత నమోదు అంశంలో గ్రామానికో పరికరం అమర్చితే శాస్త్రీయమైన ఫలితాలు అందే అవకాశాలు నెలకొన్నాయి. ఉదాహరణకు ఒక మండలంలో సుమారు 10 నుంచి 25 గ్రామాల వరకు విస్తరించి ఉంటాయి. మండల కేంద్రంలో పడిన వర్షం గ్రామాల్లో కురవాలని లేదు. ఆ సందర్భంలో గ్రామీణ ప్రాంతాల లెక్కలు తప్పుగా వచ్చే వీలుందనడంలో ఎలాంటి సందేహంలేదు. మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేస్తున్న వర్షపాత నమోదు పరికరాలను గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుంది. నిత్యం వాటి గణాంకాలు మండల కేంద్రానికి పంపిస్తే సముచితంగా ఉండే ఆస్కారం నెలకొంది. గ్రామం యూనిట్ వరి పంటకు బీమా వర్తింపజేసే క్రమంలో సత్ఫలితాలు చేకూరే అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాల్సి ఉంది.



ఎక్కడెక్కడ ఎలా?

- జిల్లాల పునర్విభజనలో భాగంగా పినపాక మండలం నుంచి కరకగూడెం మండలం కొత్తగా ఆవిర్భవించింది. కరకగూడెంలో వర్షపాతం నమోదు చేసే పరికరం లేదు. దీంతో పినపాక తహసీల్దార్ కార్యాలయంలో నమోదైన లెక్కలే కరకగూడేనికీ వర్తింపజేస్తున్నారు.
- గుండాల మండలం నుంచి విడివడి ఆళ్లపల్లి ఏర్పడింది. ఆళ్లపల్లిలోనూ వర్షపాత నమోదు పరికరం లేదు. గుండాల లెక్కలే ఇక్కడి లెక్కలు.
- చంద్రుగొండ మండలం నుంచి అన్నపురెడ్డిపల్లి మండలం ఆవిర్భవించింది. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వర్షపాతం నమోదు సాధనం లేదు. దీనిదీ ఇదే పరిస్థితి.
- పూర్వ కొత్తగూడెం మండలం నుంచి సుజాతనగర్, లక్ష్మీదేవీపల్లి, చుంచుపల్లి మండలాలు ఏర్పడ్డాయి. ఈ మూడు మండలాల పరిస్థితి కూడా అంతే.

హైదరాబాద్ నుంచే..

బాలశౌరి, వాతావరణ శాఖ అధికారి

ఆటోమాటిక్ వెదర్ స్టేషన్ హైదరాబాద్‌లోనే ఉంటుంది. అక్కడ నుంచే భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు సంబంధించిన వర్షపాతం వివరాలు పంపిస్తారు. ప్రస్తుతానికి 17 మండలాల లెక్కలు మాత్రమే పంపుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన మండలాల వర్షపాతం రిపోర్టు పంపాల్సి ఉంది. త్వరలో కొత్త మండలాల వర్షపాతం వివరాలు కూడా వస్తాయి.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: భారత దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఖమ్మంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ జెండా ఎగుర వేసి వందనం చేశారు. కలెక్టర్ లోకేశ్‌కుమార్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రభావవంత పనితీరు కనబర్చిన ఉద్యోగులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలను మంత్రి తుమ్మల బహూకరించారు. నలుగురు జిల్లా స్థాయి అధికారులను ఉత్తమ ఉద్యోగులు గుర్తించారు. వారికి ఒక ఇంక్రిమెంట్ మంజూరు అవుతుంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 55 మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయగా వారికి మంత్రి తుమ్మల ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఒక గుత్తేదారును సైతం ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందించారు. హరితమిత్రలో భాగంగా రెండు నర్సరీలను ఎంపిక చేశారు. నర్సరీ నిర్వాహకులైన అధికారులకు ప్రశంసా పత్రాలు బహుకరించారు.

చెత్త ఉత్తగా పోదు

(మొదటిపేజీ తరువాయి) మనసు పెడితే వ్యర్థానికి అర్థం చెప్పొచ్చు. నిత్యం పోగయ్యే చెత్తతో ఆదాయం సంపాదించవచ్చు. స్వచ్ఛత సమకూర్చుకోవచ్చు. ఈ దిశగా అధికారుల అడుగులు వేయాల్సిన అవసరం ఏంతైనా ఉంది. స్వచ్ఛ భారత్- స్వచ్ఛ తెలంగాణ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందున్న లక్ష్యం ఇది. ఈ మేరకు అన్ని పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు కొనసాగుతున్నా, పట్టణాల్లో అవసరాల మేరకు డంపింగ్ యార్డులు అందుబాటులో లేకపోవడం, ఉన్నచోట సిబ్బంది కొరత, తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో పట్టణాలు అపరిశుభ్ర నిలయాలుగా మారుతున్నాయి. మణుగూరు, ఇల్లెందు, కొత్తగూడెం పురపాలకాల డంపింగ్ యార్డులున్నా ప్రస్తుతం అవి చాలడం లేదు. పాల్వంచలో మొదటి నుంచి ఈ సదుపాయం లేకపోవడంతో పట్టణ శివారులో చెత్తను గుట్టగుట్టలుగా పారబోస్తున్నారు. ముఖ్యంగా పురపాలక, రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపంతో స్థలాల సేకరణ, నిర్మాణాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

రోజురోజుకు విస్తరిస్తున్న పట్టణాలకు దీటుగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతుంది. నిబంధనల ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాకు ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు అవసరం. కానీ జిల్లాలో ఏ పురపాలకంలోనూ ఆ పరిస్థితి ఉండటం లేదు. నలుగురు చేయాల్సిన చోట ఇద్దరే ఉంటున్నారు. ఉదాహరణకు: పాల్వంచ పట్టణంలో జనాభా సుమారుగా లక్షమంది అంటే మూడు వందలకు పైగా పారిశుద్ధ్య కార్మికులు అవసరం కాగా కేవలం 140 మందితోనే పనులు కానిస్తున్నారు. అంటే సగానికి సగం సిబ్బంది కొరత ఉందన్న మాట. వీరిలో కొంతమంది కార్యాలయం పనులను సైతం నిర్వహిస్తున్నారు. చాలినంతా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పూర్తి స్థాయిలో కావటం లేదు. కొన్ని సందర్భాల్లో ఎక్కడిదక్కడ కాల్చేస్తున్నారు. దీంతో వాయు కాలుష్యం పెరుగుతుంది. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చటం నిషిద్ధం. కానీ జిల్లాలోని పురపాలకాల్లో ఎక్కడా ఈ నిషేధాజ్ఞ అమలు కావటం లేదు.

కొత్తగూడెంలో..

జిల్లా కేంద్రంలో 33వార్డులుంటే 175 వరకు మురికి వాడలున్నాయి. 80వేలకు పైగా జనాభా ఉన్నారు. ఒప్పంద, శాశ్వత కార్మికులు కలిపి 202 మంది విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం దాదాపు 50 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. స్థానికంగా డంపింగ్ యార్డు సౌకర్యం ఉన్న తడి పొడి చెత్త సేకరణ అమలు కావడం లేదు. గతంలో వేరుగా సేకరించి విద్యుతు తయారీకి పంపించేవారు. గత కొన్నేళ్లుగా ఈ తంతు జరగడం లేదు. దీంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోతుంది. కేవలం ప్రధాన రహదారులు, జాతీయ రహదారి, రైతుబజారు తదితర ఏరియాల్లో మాత్రమే పారిశుద్ధ్యం చేస్తున్న పరిస్థితులున్నాయి. శివారు ప్రాంతాల్లో అసలు సేకరణ లేదు.

ఇలా చేస్తే సత్ఫలితాలు..

ఏ ప్రయాణమైఏనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. ఇప్పటికే పట్టణాలోని పలు వార్డుల్లో మురుగు కాల్వల నిర్మాణం చేపడుతుండటంతో మురుగు నీటి నిర్వహణ కాస్త సులభమయ్యే అవకాశం ఏర్పడింది.

1. పట్టణాల్లో సమస్యగా మారిన చెత్త నిర్వహణపై దృష్టి సారించాలి.
2. ఎక్కడికక్కడ బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయకుండా అవగాహన కార్యక్రమాలు రూపొందించాలి.
3. ఇంటింటా చెత్త సేకరణ సమయంలోనే తడిపొడి చెత్తను వేరుగా సేకరించాలి.
4. రీసైక్లింగ్ యూనిట్లపై తక్షణం దృష్టి సారించాలి. ఇందుకు అనువైన ప్రదేశాలను ఎంపికచేయాలి.

ఎక్కడ పడితే అక్కడ..

ఇల్లెందు, మణుగూరు పురపాలకాల పరిధిలో ట్రాక్టర్లను, ఆటోలను పంపి చెత్తను సేకరిస్తున్నారు. అయితే ఇది అన్ని ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అమలుకావడం లేదు. కొన్ని ఏరియాలకు మాత్రమే పరిమితమైంది. దీంతో డంపింగ్ యార్డులున్నా వాటిని పూర్తి స్థాయిలో వినియోగించడం లేదు. యార్డులు దూరంగా ఉండటమే ఇందుకు కారణంలా కనిపిస్తుంది. పట్టణ శివారుల్లో ఎక్కడపడితే అక్కడే చెత్తను వదిలేస్తున్నారు. ఇలా వదిలేసిన ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఈ చెత్త కుప్పలతో ప్రజలకు వ్యాధులు సంభవించే అవకాశాలున్నాయి. డంపింగ్‌యార్డులను అభివృద్ధి చేసి అక్కడికి చెత్తను తరలించే విధంగా అధికారులు చర్యలను తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పాల్వంచ పట్టణంలో..

మొత్తం 24వార్డులుండగా రోజుకు 20మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. నెలకు 600 మెట్రిక్ టన్నులవుతుంది. ఇంత చెత్తను పారవేయడానికి చాలినంత స్థలం లేదు. గతంలో పాత పాల్వంచలోని మొర్రేడు వాగు వద్ద పారవేసేవారు. ప్రస్తుతం స్థానికంగా ఉంటున్న వారు తమకు రోగాలు వస్తున్నాయంటూ ఆందోళన చేపట్టారు. దీంతో చెత్త స్థావరం కాస్తా శ్రీనివాస కాలనీ గుట్ట వద్దకు చేరింది. గత నాలుగైదు నెలలుగా చెత్తను ఇక్కడే డంప్ చేస్తున్నారు. దమ్మపేట కూడలికి కేవలం 500మీటర్ల దూరంలో మాత్రమే ఇలా చెత్తను గుట్టగుట్టలుగా పారవేయండతో పురవాసుల ముక్కుపుటాలు అదరుతున్నాయి. ఇక్కడే హిందూ, క్రైస్తవులకు చెందిన స్మశానవాటికలుండటంతో పురపాలకానికి వీరికి మధ్య ప్రచ్ఛన యుద్ధం జరుగుతుంది. చెత్తనైతే తరలిస్తున్నారు గాని దానిని ఏం చేయ్యాలో తెలియడం లేదు. సిబ్బంది మాత్రం చెత్తను సేకరించే సమయంలో ప్లాస్టిక్‌ను మాత్రం వేరుగా సంచుల్లో వేసుకుని పాత ఇనుప సామాన్ల దుకాణాల్లో అమ్ముకుంటున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్నా నాలుగు పురపాలకాల సమాచారం ఈ కింది విధంగా ఉంది.

వివరాలు	కొత్తగూడెం	పాల్వంచ	ఇల్లెందు	మణుగూరు	మొత్తం
వార్డులు	33	24	24	18	99
మురికివాడలు	175	75	33	22	305
జనాభా	80వేలు	లక్ష	34వేలు	34వేలు	2,48,000
పారిశుద్ధ శాశ్వత కార్మికులు	35	12	10	17	74
ఒప్పంద కార్మికులు	190	152	60	50	526
ఆటోలు	04	06	00	04	14
ట్రాక్టర్లు	06	09	04	04	23
జేసీబీ	01	01	01	01	04
రోజుకి చెత్తనిల్వ (మెట్రిక్ టన్నుల్లో)	50	20	16	18	103
వేతనాలు(నెలకు)	14,96,000	13,94,000	6,54,500	5,10,000	4,054,500
డీజిల్ ఖర్చులు (నెలకు)	35,000	48,000	32,000	36,000	1,51,000

శోధన.. ఛేదన

అక్రమార్జనే ధ్యేయంగా ప్రజారోగ్యంతో ఆటలాడుకుంటున్న ముఠా గుండెల్లో ఇప్పుడు రైళ్లు పరుగెత్తుతున్నాయి. ఇన్నాళ్లూ జనావాసాల మధ్యనే కొనసాగిస్తున్న కల్తీ లీలలు గుట్టు రట్టు అవుతుండటంతో విస్తుపోవడం జనం వంతవుతోంది. ఆహార పదార్థాల నుంచి అసాంఘిక కార్యకలాపాల వరకు అవినీతి ఏదైనా సమాచారం అందిస్తే చాలు ఇట్టే వాలిపోతున్నారు. అక్కడికక్కడే అక్రమార్కుల భరతం పడుతున్నారు.

ఇదీ జిల్లాలో పోలీసు టాస్క్‌ఫోర్స్ టీమ్ ఘనత. మూడు నెలల్లోనే 52 సంఘటనలు ఛేదించి రాష్ట్రంలోనే ప్రత్యేకతను చాటింది..

● కల్తీల గుండెల్లో టాస్క్‌'ఫోర్స్' ● అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా
● సమాచారం అందిస్తే చాలు ● అక్రమార్కులపై ఉక్కుపాదం

మూడు నెలల్లో 52 సంఘటనల ఛేదన

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే

తినే బియ్యం కల్తీ.. అన్నంలో వడ్డించుకునే పప్పు కల్తీ.. తాగే పాలు కల్తీ.. నీళ్లు కల్తీ.. చివరికి చిన్నారులు తినే తినుబండారాలూ కల్తీయే. పెచ్చురిల్లుతున్న నేర సామ్రాజ్యంలో కల్తీ పదార్థాల బెడద అంతకంతకు పెరిగిపోతోంది. రెస్టారెంట్‌కి వెళ్లి మటన్ బిర్యానీ ఆర్డర్ చేస్తే అది మేక మాంసమేనా అనే సంశయం. పోనీ ఇంట్లో బిర్యానీ వండుకుని తిందామని మసాలా దినుసులు, అల్లం పేస్ట్ కొంటే అందులోనూ కల్తీ. నోటి దగ్గర పెట్టుకునే ప్రతీ పదార్థాన్నీ ఆచితూచి తినాల్సిన రోజులు దాపురించిందంటే అతిశయోక్తి కానేకాదు. కాసులకు కక్కుర్తి పడి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న కల్తీ రాయుళ్ల భరతం పట్టడంలో ఇటీవల టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా చిన్నపాటి ఉప్పందినా టాస్క్ ఫోర్స్ బృందాలు రంగ ప్రవేశం చేసి కల్తీ రాయుళ్ల భరతం పడుతున్నారు. కల్తీల గుట్టు రట్టు చేస్తున్నారు.



నాణ్యత లేని బ్లీచింగ్ తయారీ కేంద్రంలో అధికారుల దాడులు

సమాచారం అందించిన వారి వివరాలు గోప్యం

మన ఇంటికి ఎవరైనా వచ్చి మోసానికి పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. పోలీసులు కేసు నమోదు చేసి జరిగిన ఘటనపై విచారణ చేపట్టడం ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చూస్తారు. అదే ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు వ్యవస్థపై దుష్ప్రభావం చూపే పనికి తెగబడినా ఎవరూ పట్టించుకోరు. ఇలాంటి ఉదంతాలు కళ్లెదుట కనిపిస్తున్నా ఫిర్యాదు చేసే సాహసం చేయరు. ఇలాంటి ముఠాల పని పట్టేందుకే జిల్లాలో టాస్క్ ఫోర్ విభాగం ఏర్పాటైంది. ఈ విభాగానికి ఫిర్యాదుతో పనే లేదు. సమాచారం ఉంటే చాలు. . క్షణాల్లో వాలిపోతారు. అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తారు. ఇదే టాస్క్ ఫోర్స్ ప్రత్యేకత. అయితే ఇలాంటి ముఠాలపై సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు. అవసరమైతే రక్షణ కల్పిస్తారు.

టాస్క్‌ఫోర్సు పురుడుపోసుకుందిలా..

జిల్లా పోలీసు కమిషనరేట్ హోదా కల్పించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాకు పోలీసు బాస్‌గా కమిషనర్ వ్యవహరిస్తున్నారు. ఆయన పర్యవేక్షణలోనే మే 15వ తేదీన ప్రత్యేక పోలీసు బృందం(టాస్క్‌ఫోర్సు) పురుడుపోసుకుంది. గతంలో నగరాలకే పరిమితమైన ఈవిభాగాన్ని పోలీసు కమిషనర్ ఇక్కడా ప్రవేశపెట్టారు. తొలుత ఒక ఎస్సై 9మంది కానిస్టేబుళ్లతో బృందాన్ని ఏర్పాటు చేశారు. క్రమేణా ఇద్దరు సీఐలకు బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి నిరాటంకంగా ఈ బృందం తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. ఉన్నతాధికారులకు అందే ఫిర్యాదులతో పాటు సమాజంలో జరుగుతున్న అసాంఘిక, అనైతిక కార్యక్రమాలపై ఈ బృందం నిఘా ఉంచుతుంది. పక్కా సమాచారాన్ని సేకరించి అక్రమాలను బయటపెట్టేందుకు చర్యలు చేపడతారు. సంఘటన వెలుగుచూసిన ప్రాంతానికి చెందిన పోలీసు స్టేషన్‌లో నిందితులపై కేసులు నమోదు చేస్తారు.



ఎఫ్‌సీఐ గోడాన్ వద్ద పట్టుబడిన కల్తీ కల్లు



టాస్క్‌ఫోర్సు చరవాణి సంఖ్యలు:

97015 72975, 90106 91888

అక్రమాలను సహించేదిలేదు — సీపీ తఫ్సీర్ ఇక్బాల్

సమాజంలో జరుగుతున్న అక్రమాలను, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాము. ప్రత్యేక బృందం పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతూ వారి ఆటకట్టిస్తారు. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడినా, ఆర్థిక నేరాలకు పాల్పడినా సహించేది లేదు. నిషేధిత సరకుల విక్రయాలు, జూదం, పేకాట వంటిపై ఉక్కుపాదం మోపుతాము. తాము నివాసుమంటున్న పరిసరాల్లో అనైతికంగా ఎటువంటి కార్యక్రమాలు జరిగినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలి.

ఇటీవల గుట్టురట్టయిన అక్రమాలెన్నో..

- ఐపీఎల్ బెట్టింగ్.. జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండా ఎలా విస్తరించిందో తెలిసిందే. జిల్లా నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించి చాపకింద నీరులా బెట్టింగ్ రాయుళ్లు సులువుగా సంపాదించడానికి ఎత్తులు వేశారు. కనీసం రెణ్నెళ్ల పాటు సాగిన ఈ బెట్టింగ్ బాగోతాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎంతో చాకచక్యంగా ఛేదించారు. ఎర్రుపాలెంలోలో బెట్టింగ్ బాబును పట్టుకుని తీగ లాగడం ద్వారా 20 మందికి పైగా రెండు రాషాల్లో బెట్టింగ్ రాయుళ్ల బాగోతం బట్టబయలైంది. తొలుత ఎర్రుపాలెంలో ఓ కీలక వ్యక్తికి ఫోన్ చేసి బెట్టింగ్‌పై చర్చించడం ద్వారా బాగోతం గుట్టురట్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరులో, పెనుగంచిప్రోలు ప్రాంతాల్లో విస్తరించిన బెట్టింగ్ రాయుళ్ల ఆచూకీని కూడా కనుగొనగలిగారు.
- ఇక చిన్నారులు ఎంతో ఇష్టంగా తినే కుర్‌కురే ప్యాకెట్లు, ఇతర తినుబండారాలను కల్తీ చేసి కొత్త ప్యాకింగ్ చేస్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకుంది. ఖమ్మం నగర శివారులో నిత్యం జనం తిరుగాడే ప్రాంతంలోనే ఈ కుటీరం నడుస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అకస్మాత్తుగా దాడి చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు.
- జిల్లా కేంద్రం నడిబొడ్డున కల్లును కల్తీ చేసి సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు నిఘా వేసి కల్తీ కల్లు కేంద్రంపై దాడి చేశారు.
- ఇటీవల రెవెన్యూ శాఖ, ఇతర వ్యాపార ప్రముఖులు ఎంతో కీలకమైన వ్యక్తులు పేకాటలో ఆడుతుండగా పట్టుకుని ఒత్తిళ్లకు తాము అతీతులమని నిరూపించారు. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఖమ్మం గ్రామీణ మండలంలోనూ ఓ పేకాట ముఠాను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.
- ఇటీవల ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలో ఇళ్ల మధ్యనే గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తున్న కల్తీ అల్లం, బ్లీచింగ్‌పౌడర్ బండారాన్ని బట్టబయలుచేశారు.
- కూసుమంచిలో వాహనాల్లో పెద్ద ఎత్తున తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.
- తిరుమలాయపాలెం మండల కేంద్రం సమీపంలో గంజాయిని పట్టుకున్నారు. వైరాలో అక్రమంగా తరలిపోతున్న 5 లారీల ఇసుకను పట్టుకుని సంచలనం రేపారు.
- అలాగే జిల్లా రెవెన్యూ యంత్రాంగాన్ని ఓ కుదుపు కుదిపిన నకిలీ పాస్ పుస్తకాల కుంభకోణాన్ని ఛేదించడంలోనూ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కీలక భూమిక పోషించారు. ఇవన్నీ సివిల్ పోలీసులు, ఇతర అధికార యంత్రాంగానికి తెలియవా అంటే ఆశ్చర్యం కలగకమానదు. ఈ సంఘటనలను అంతగా పట్టించుకోని యంత్రాంగాన్ని సైతం నివ్వెరపరిచేలా ప్రత్యేక పోలీసు బృందం తన పనితీరును ప్రదర్శిస్తుందనే అంశం జిల్లాలో ఇపుడు చర్చనీయాంశమైంది.

ఘనంగా సీతారాముల కల్యాణం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అభిషేకం నిర్వహించి అర్చనలు జరిపారు. సింధూర తిలకాన్ని ధరించిన భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసి హనుమాన్ చాలీసాను పారాయణం చేశారు. హారతులు అందుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు. కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. చిత్రకూట మండపంలో ఈ నెల 12న ప్రారంభమైన ద్వితీయ శ్రీమద్భాగవత సప్తాహం 19 వరకు కొనసాగనుంది. స్థానాచార్యులు స్థలసాయి నేతృత్వంలో పారాయణ పూజలు ఘనంగా జరిగాయి. హోమం నిర్వహించి తీర్థగోష్ఠి జరిపారు. ప్రధాన ఆలయంలో కొలువైన మూలమూర్తులకు అర్చకులు భక్తిశ్రద్ధలతో సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. క్షేత్ర విశిష్టతను ప్రవచనం చేసి వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ నిర్వహించి పుణ్యాహ వాచనం చేశారు. కంకణ ధారణ చేసి కన్యాదానం నిర్వహించారు. సీతమ్మకు యోక్త్రధారణ కడు రమణీయంగా జరిగింది. రాములవారికి యజ్ఞోపవీత ధారణ చేసే వేళ భక్తులు జైశ్రీరాం అంటు నీరాజనాలు పలికారు. మాంగళ్య ధారణ మంత్రముగ్ధులను చేయగా తలంబ్రాల వేడుక పరమానందం కలిగించింది. దర్బారు సేవ తన్మయత్వంలో నింపింది. జెండా పండుగను రామాలయం కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఈవో ప్రభాకర శ్రీనివాస్ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. ఏఈవో శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. 18న జరిగే శ్రావణ శుక్రవారం పూజల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు కోరారు.



జాతీయ జెండాను ఎగుర వేస్తున్న రామాలయం ఈవో ప్రభాకర శ్రీనివాస్

గిరిజనులను హింసించిన ఘనత కేసీఆర్‌కే దక్కింది

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య చరిత్రలో గిరిజనులను హింసించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ విమర్శించారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక మంచికంటి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచిపోతున్నా గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని నీరుగార్చుతూ గిరిజనులకు రావాల్సిన ఫలాలను రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఒక్క పట్టా, హక్కుపత్రాన్ని గిరిజనుడికి ఇప్పించిన దాఖలాలు లేకుండా ప్రభుత్వం రికార్డు సృష్టిస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఐటీడీఏ పురోభివృద్ధి కుంటపడటానికి ప్రభుత్వ విధానాలే కారణమని, ఐటీడీఏలకు ఎక్కడా రెగ్యులర్ ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏఐఎస్ అధికారులు లేకపోవడంతో గిరిజన అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యమవుతుందని ఆరోపించారు. గిరిజనులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందనడానికి ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా ఎలాంటి పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రకటన చేయకపోవడంతో రుజువైందన్నారు. సమావేశంలో టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కోరం పుల్లయ్య, నాయకులు సీతారామయ్య, రవీందర్, రమేశ్, కోటేశ్వరరావు, నాగరాజు, మల్లయ్య, రాంబాబు, గంగ, గౌరి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్

నేటి నుంచి ఎంఎస్ సీవో, అకౌంటెంట్ల నిరవధిక సమ్మె

ఖమ్మం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో మండల సమాఖ్యల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో బుధవారం నుంచి వారు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ప్రధానంగా కనీస వేతనం రూ.18500 చెల్లించాలని, హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలని, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం, సెర్ప్ ఉన్నతాధికారులు వీరి సమస్యలను పట్టించుకోకపోవడంతో బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్టు తెలంగాణ గ్రామీణాభివృద్ధి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సంపత్‌కుమార్ తెలిపారు.

నేటి నుంచి తపాలా తాత్కాలిక సిబ్బంది సమ్మె

కొత్తగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల సాధనకై తపాలా శాఖ తాత్కాలిక సిబ్బంది ఈ నెల 16 నుంచి నివరధిక సమ్మె చేపడుతున్నట్లు ఆ సంఘం బాధ్యులు ఏ.ఏ.ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీడీఎస్ యూనియన్ల పిలుపు మేరకు యూనియన్లకు అతీతంగా సిబ్బంది సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ నివేదికలను అమలు చేయాలని, 8 గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, దిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచీ, మద్రాస్ క్యాట్ బెంచీ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పింఛను మంజూరు చేయాలని, లక్ష్యం పేరుతో జీడీఎస్‌లను వేధించడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

తగ్గిన 'తాలిపేరు'

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులో మంగళవారం వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ప్రాజెక్టులో 4 గేట్లు ఎత్తి ఉంచి 5 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 73 మీటర్ల మేర నీటిమట్టం ఉంది.

ప్రతిభ విద్యార్థికి నగదు బహుమతి

వాజేడు, న్యూస్‌టుడే: పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గత ఏడాది అత్యధిక మార్కులు సాధించిన మానస(జీపీఏ 9.3)కు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నగదు బహుమతిని అందించారు. పాఠశాలలోని గణితశాస్త్ర ఉపాధ్యాయుడు హరిదాసు రూ.5 వేలు, పేరూరు ఎస్సై శివప్రసాద్ రూ.వెయ్యి విద్యార్థికి అందించారు. పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగయ్య, పేరూరు ఎస్సై శివప్రసాద్, హరిదాసు, కేశవరావు తదితరులు ఉన్నారు.


భద్రాచలం: జెండా వందనంలో పాల్గొన్న ఏఎస్పీ తదితరులు


ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం


దుమ్ముగూడెం: రెవెన్యూ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు


వెంకటాపురం: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు తదితరులు

✧ వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు
✧ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గుండె నిండా మువ్వన్నెల జెండా

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భద్రాచలం డివిజన్ ఐపీఎస్ సునీల్‌దత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సీఐ శ్రీనివాసులు, ఎస్సై కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై అబ్బయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శాంతమ్మ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎంపీడీవో శాంతమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రవికుమార్, ఎంఈవో జయరావ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డా.యుగందర్ జెండాను ఎగురవేశారు. గౌతమ్ పాఠశాలలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పిన్సిపల్ జగదీశ్వర్‌రెడ్డి, ఏవో ప్రభాకర్, పట్టణ ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జెండా ఆవిష్కరించినట్లు విద్యా సంస్థల అధినేత మాగంటి సూర్యం తెలిపారు. తెరాస కార్యాలయంలో జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించినట్లు భద్రాచలం మండల తెరాస అధ్యక్షులు యశోద నగేశ్ తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనంలో అధ్యక్షుడు చారుగుల్ల దేవీ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: భద్రాచలం స్థానిక స్వయం పరిపాలన బాలుర వసతి గృహంలో భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెంకటరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు, సతీశ్, జోగారావు, విద్యార్థులు పాల్గొన్నారు. భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో బి.శివనారాయణ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవగా కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రామకృష్ణ జెండా ఎగురవేశారు. రవాణశాఖ అధ్వర్యంలో మోటార్ వాహన తనిఖీ అధికారి ఎస్.వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అటవీశాఖ కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి ఎ.శ్రీనివాసులు, టీఎన్‌జీవో కార్యాలయంలో అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరావు జెండా ఆవిష్కరించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కోనేరు రాము అధ్యక్షతన జెండా పండుగ నిర్వహించారు. భద్రాచలం ఎంవీఐ ఎస్.వెంకటపుల్లయ్య జెండా ఎగురవేశారు. ఆర్టీసీలో డిపో మేనేజరు ఎన్.నరసింహ జెండా ఎగురవేశారు. మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు మానె లక్ష్మి జెండా ఆవిష్కరించారు. సెయింట్ పాల్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్‌సింగ్, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ తెల్లం సీతమ్మ, విద్యావనరుల కేంద్రంలో జడ్పీటీసీ సభ్యుడు అన్నె అన్నె సత్యనారాయణమూర్తి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బాలకృష్ణ, అటవీశాఖ కార్యాలయంలో రేంజి అధికారి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు యలమంచి రవికుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో రాజేశ్వరి, లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఏపీజీవీబీ, ఎస్‌బీఐలో బ్రాంచి మేనేజర్లు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు, తెరాస పార్టీ కార్యాలయంలో తెరాస మండలశాఖ అధ్యక్షుడు తోటమళ్ల సుధాకర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కె.మోహన్‌రావు, ఎంఈవో సున్నం సమ్మయ్య నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.

చర్ల, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చర్ల పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పున్నం జ్యోతిర్మయి జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ కోదండ రామయ్య, జి.ప్రా.ని సభ్యురాలు తోటమల్ల హరితలు పాల్గొన్నారు. గాంధీనగర్ సెంటర్లో జరిగిన వేడుకల్లో స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తెరాస, కాంగ్రెస్, భాజపా కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి.


భద్రాచలం ఐటీడీఏలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినుల ప్రదర్శన

వెంకటాపురం, న్యూస్‌టుడే: మండలంలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా జరిపారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు పి.భిక్షం, వెంకటాపురం రక్షక భట నిలయం వద్ద సీఐ రవీందర్, ఎస్సై కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎట్టి ఝాన్సీలక్ష్మీబాయి, పీఏసీఎస్, కోఆపరేటివ్ బ్యాంకు వద్ద డీసీసీబీ డైరెక్టర్ గూడపాటి శ్రీనివాసరావు, అటవీ క్షేత్రాధికారి కార్యాలయం వద్ద రేంజర్ డి.శంకర్, జీసీసీ బ్రాంచి వద్ద మేనేజర్ సమ్మయ్య, వ్యవసాయ గిడ్డంగి వద్ద ఏవో నర్సింహారావు, విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో వీరభద్రరావు, సెర్ఫ్ కార్యాలయం వద్ద ఏపీఎం లక్ష్మీదుర్గ, వెంకటాపురం, బర్లగూడెం, మరికాల, పాత్రాపురం, వీరభద్రవరం, మొర్రవానిగూడెం, ఆలుబాక, సూరవీడు, ఎదిర పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు నారాయణమ్మ, వెంకటమ్మ, పద్మ, సరోజని, రజని, సత్యనారాయణ, సమ్మయ్య, రమేశ్, వెంకటరమణ, తెరాసచే ఇక్కడి ప్రయాణికుల ప్రాంగణం సమీపంలో అధ్యక్షుడు వేల్పూరి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు రాజన్న జాతీయ జెండాలను ఎగురవేశారు.


భద్రాచలం: రెవెన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దారు పి.రామకృష్ణ

వాజేడు, న్యూస్‌టుడే: వాజేడు మండలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్వరూప, విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, పేరూరు, వాజేడు పోలీస్‌స్టేషన్లలో ఎస్సై శివప్రసాద్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, వాజేడు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాతాశిశు సంరక్షణ బృందం వైద్యాధికారి రాంబాబు, స్టాఫ్‌నర్స్ దేవేంద్ర, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉపాధ్యక్షుడు డెనార్జునరావు, తెరాస ఆధ్వర్యంలో మండలశాఖ అధ్యక్షుడు విక్రాంత్ తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


వెంకటాపురం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ


వాజేడు: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ రమాదేవి


జెండా వందనం చేస్తున్న భద్రాచలం జడ్జి బులికృష్ణ, న్యాయవాదులు


భద్రాచలం: జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీవో శివనారాయణరెడ్డి

భద్రాచలం

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

చర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సత్యనారాయణపురంలో పేకాట స్థావరంపై పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. సంఘటన స్థలంలో రూ.25 వేల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎ.సాగర్, జి.సీతారామరాజు, పి.రాంమూర్తి, ఎన్.నాగేశ్వరరావు, కె.సతీశ్, ఎ.మహేశ్వరరావు, కె.సోమరాజు, ఎ.వీర్రాజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

బెదిరింపులతో అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటిస్తాం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు మోహన్‌రావు, చిత్రంలో తెదేపా, సీపీఐ నాయకులు

వెంకటాపురం, న్యూస్‌టుడే: అక్రమాలపై ప్రశ్నించే ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూస్తే ప్రజా మద్దతుతో ప్రతిఘటిస్తామని జిల్లా కాంగ్రెస్ నాయకులు చిడెం మోహన్‌రావు, తెదేపా జిల్లా నాయకులు గొడవర్తి నర్సింహమూర్తి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట మల్లికార్జునరావు పేర్కొన్నారు. వెంకటాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలో జరుగుతున్న అవినీతిపై కరపత్రం విడుదల చేస్తే తెరాస శ్రేణులు గుమ్మడికాయ సామెతను గుర్తు చేస్తున్నారన్నారు. అవినీతిపై వస్తున్న ఆరోపణలను నిజాయతీగా ఎదుర్కోవాల్సింది పోయి పోలీసులచే కేసులు పెట్టిస్తామంటూ బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. అక్రమాలపై మా వద్ద ఆధారాలు ఉన్నాయని బహిరంగ చర్చను ఏర్పాటు చేస్తే బట్టబయలు చేస్తామని లేని పక్షంలో దేనికైనా సిద్ధమన్నారు. గత సంస్కృతి గుర్తులేదా అంటూ తెదేపా నాయకులు సూటిగా ప్రశ్నించారు. ఉద్రిక్తతను తగ్గించి ఆరోపణలపై శాంతియుతంగా చర్చించేందుకు మధ్యవర్తులుగా ఉండాలని కోరడంతో తాము వచ్చినట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట మల్లికార్జునరావు పేర్కొన్నారు. అంతా సమష్టిగా ఈ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాల్సిందేనని చెప్పారు.

అక్రమాల నిగ్గు తేల్చరేం: వీరభద్రవరం పంచాయతీ వార్డు సభ్యులు

వీరభద్రవరం పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాల నిగ్గు తేల్చడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని ఉప సర్పంచి లక్ష్మి, వార్డు సభ్యులు పేర్కొన్నారు. ఇసుక, మట్టి పేరుతో ప్రజాప్రతినిధి, పంచాయతీ నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తాము గ్రామసభను బహిష్కరించి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టింపు లేదన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకున్నామని ప్రకటించారే తప్ప ఎక్కడ అభివృద్ధి చేశారంటూ ప్రశ్నించారు. హమీద్, హుస్సేన్, జగన్మోహన్‌రావు, పట్టాభిరామయ్య, రవి, బాస్కర్, అట్టం సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలోని రామాలయం వద్ద గల కల్యాణ మండపం రోడ్డులో కొలువైన సత్యభామ సమేత శ్రీకృష్ణాలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఉట్టిని కొట్టే వేడుకను మంగళవారం నిర్వహించినట్లు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు తెలిపారు. ఆలయంలోని మూలవరులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు.



కృష్ణుడు, సత్యభామల వేషధారణలో చిన్నారులు

గొలుసుకట్టు మద్యం అమ్మకాలపై సమరం

వెంకటాపురం, న్యూస్‌టుడే: పల్లె ప్రజల ఆర్థిక స్థితిగతుల్ని చిన్నాభిన్నం చేస్తూ వివాదాలకు ఆజ్యం పోస్తున్న మద్యం గొలుసుకట్టు దుకాణాలను పూర్తిగా నియంత్రించేందుకు సమరశంఖం పూరిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, తెరాస శ్రేణులు తీర్మానించాయి. వెంకటాపురంలో తెరాస మండల అధ్యక్షుడు వి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన మంగళవారం ఆ పార్టీ సమావేశం జరిగింది. డీసీసీబీ డైరెక్టర్ గూడపాటి శ్రీనివాసరావు, ఎంపీపీ ఎట్టి ఝాన్సీలక్ష్మీబాయి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మాట్లాడారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం గొలుసుకట్టు అమ్మకాలు చేస్తున్నారన్నారు. రెవెన్యూ, ఆబ్కారీ, పోలీస్‌శాఖల దృష్టికి తీసుకెళ్లి వారం రోజుల వ్యవధిలో తొలగించకపోతే తామే గ్రామస్థాయిలో మహిళలు, యువతతో కమిటీలను ఏర్పాటు చేసి అక్రమ అమ్మకాలను ధ్వంసం చేయనున్నట్లు ప్రకటించారు. అనుమతి ఉన్న వెంకటాపురం మద్యం దుకాణంలో గరిష్ఠ చిల్లర ధరకే మద్యం అమ్మకాలు చేయాలని డిమాండు చేశారు. ప్రజారోగ్యానికి ఇబ్బందిగా మారిన మాంసం విక్రయాలను రహదారులపై తొలగించేందుకు నోటీసులు జారీ చేస్తున్నట్లు సర్పంచి నారాయణమ్మ ప్రకటించారు. తెరాస ప్రభుత్వం పేదల సంక్షేమానికి మునుపెన్నడూ లేని తరహాలో పథకాలను అమలు చేస్తోందని, అభివృద్ధి ప్రజా మద్దతును చూసి ఓర్వలేని కాంగ్రెస్ చిత్తశుద్ధి లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గంపా రాంబాబు, సీనియర్ నాయకులు బాలసాని ముత్తయ్య, సర్పంచులు, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాసరావు

బహిరంగ చర్చకు పోలీసుల బ్రేక్



రభ అతిథి గృహం నుంచి పార్టీల నాయకుల ఖాళీ చేయిస్తున్న ఎస్సై కుమార్

వెంకటాపురం, న్యూస్‌టుడే: అధికార తెరాస, కాంగ్రెస్ మధ్య రాజుకున్న బహిరంగ చర్చకు పోలీసులు బ్రేక్ వేశారు. కొద్ది రోజులుగా నెలకొన్న ఆరోపణలు, ప్రత్యారోపణల ద్వారా ఇరువర్గాలు ఆగస్టు 15న బహిరంగ చర్చకు సవాల్ విసురుకున్నాయి. ఈ క్రమంలో మంగళవారం వెంకటాపురంలోని ర.భ అతిథి గృహానికి ఆయా పార్టీల శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఇరువర్గాలుగా ఇక్కడికి చేరుకోవడంతో పోలీసులు స్పందించారు. రాజకీయ విద్వేశాలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఉన్న కారణంగా సమాచారం తెలుసుకున్న ఎస్సై బండారి కుమార్ ఘటన ప్రాంతానికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. బహిరంగ చర్చ నిర్వహించుకోవాలంటూ విధిగా ఏటూరునాగారం ఏఎస్పీ వద్ద నుంచి అనుమతి పొందాలని ఆ సమయంలో తామే భద్రత చర్యలు తీసుకుంటామని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఇబ్బంది కలిగించొద్దని తెలిపారు. ఈ మేరకు ర.భ అతిథి గృహం లోపల, ఆరుబటయ చెట్ల కింద ఉన్న ఇరువర్గాలను బయటికి పంపించారు. ఆరుబయటికి వెళ్లిన ఇరువర్గాలు ఎవరికి వారే రహదారుల వెంట, చెట్ల నీడలో గుమిగూడి కార్యకర్తలను సమీకరించుకుని రెండు గంటల పాటు నిరీక్షించి వెళ్లిపోయారు. పోలీసుల జోక్యంతో ఉద్రిక్త వాతావరణం చల్లబడింది. బహిరంగంగా ఎక్కడా సమావేశాలు నిర్వహించుకుని విమర్శలు చేసుకోవద్దని పోలీసులు సూచించారు. ఈ విషయాన్ని తహసీల్దారు పి.భిక్షం దృష్టికి సైతం పోలీసులు తీసుకెళ్లారు. ఇరువర్గాలు అతిక్రమించి వ్యవహరిస్తే 144 సెక్షన్‌ను అమల్లోకి తెచ్చేలా అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

శ్రీముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఉన్న గ్రామ దేవత ముత్యాలమ్మకు శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ముత్యాలమ్మను పట్టు చీరలతో అలంకరించి అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. అనేక మంది మహిళలు, భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారి చెట్టుకు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన ముత్తైదువలకు ఆలయం తరపున గాజులు, పసుపు, కుంకుమలు సమర్పించారు. ఆలయ కమిటీ అన్నదానం నిర్వహించింది.



ఆలయం ఆవరణలో భక్తుల సందడి

ఐదుగురు యువకులపై కేసు నమోదు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం రోజు పట్టపగలు ఆరుబయట మద్యం తాగుతున్న ఐదుగురు యువకులను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై కరుణాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం.. భద్రాచలంలోని చర్ల రోడ్డులో రాజుపేటకాలనీకి వెళ్లే రోడ్డు ఎదురుగా గల ఖాళీ స్థలంలో మంగళవారం పగలు 12 గంటలకు ఐదుగురు యువకులు మద్యం తాగుతున్నారని తెలిపారు. వారిని పట్టుకోబోగా అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారని వారిని వెంబడించి పట్టుకున్నామని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వెంకటాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సెంటినరీ మెథడిస్ట్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో ఇక్కడ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి చికిత్సలు పొందారు. హైదరాబాద్‌కు చెందిన గుండె వైద్య నిపుణులు, సాధారణ వైద్య నిపుణులు అమర్, స్వామిదాస్, జోసబ్‌లు రోగులకు సేవలందించారు. సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిబిరం ద్వారా సుమారు 450 మంది చికిత్సలు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. అత్యధికంగా సాధారణ జబ్బులకు సంబంధించిన వ్యాధిగ్రస్థులు ఇక్కడ సేవలు పొందారు. సంఘు కాపరులు విజయచందర్, ప్రసాద్, జాన్‌విక్టర్, లూకా పాల్గొన్నారు.



మురుగు నీరు రోడ్డుపైకి చేరుతోందిలా!

తాతగుడి సెంటర్(భద్రాచలం పట్టణం), న్యూస్‌టుడే:

తాతగుడి నుంచి రామాలయానికి వెళ్లే దారిలో మురుగు నీరు రోడ్డుపైకి చేరుతోంది. గుడికి వెళ్లే సమయంలో మురుగు నీరు కాళ్లకు తగులుతున్నాయి. దయచేసి దీన్ని సరి చేయించాలని కోరుతున్నాం.

పంపిన వారు: సత్యనారాయణ తాతగుడి సెంటర్

వివరణ: మీరు చెప్పిన కాలనీలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం.

– బూక్యా శ్వేత, సర్పంచి, భద్రాచలం

మన్యంలో విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యం

ఐటీడీఏలో ఘనంగా జెండా పండుగ

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం మన్యంలో గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఆర్డీవో శివనారాయణరెడ్డి తెలిపారు. ఐటీడీఏలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్డీవో జాతీయ జెండాను ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఆర్డీవో మాట్లాడుతూ... ఈ ఏడాది 321 విద్యా సంస్థల్లో 31,778 విద్యార్థులు ప్రభుత్వం ద్వారా అందించే ప్రయోజనాలు పొందుతున్నారని తెలిపారు. గడిచిన విద్యా సంవత్సరం పదిలో 84 శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు రూ.7.17 కోట్లు మంజూరవ్వగా రూ.2.27 కోట్లను చెల్లించినట్లు తెలిపారు. 6792 మంది విద్యార్థులు లబ్ధి పొందారని అన్నారు. వైద్యపరంగా సత్వర వైద్యం అందించి మెరుగైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. 1701 మందికి ఇప్పటి వరకు కేసీఆర్ కిట్‌లను అందించామన్నారు. 29 పీహెచ్‌సీలలో ర్యాపిడ్ ఫీవర్ సర్వే జరిగిందన్నారు. ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పురోగతి ఉందన్నారు. బిల్డింగ్ ఫర్ స్కూల్ కాంప్లెక్స్ పథకంలో రూ.28.36 కోట్లతో 37 పనులు మంజూరవ్వగా 22 పనులు పూర్తయి మిగిలినవి పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య, సర్పంచి శ్వేత, ఎంపీపీ శాంతమ్మ, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్, ఐటీడీఏ ఏపీవో జనరల్ భీమ్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామమూర్తి, అడిషనల్ డీఎంహెచ్‌వో డా. సింగరాజు, గురుకులం ఆర్సీవో షేక్ బురాన్, ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు, మేనేజర్ శ్రీహరి చేతుల మీదుగా అందించారు. ఏటీవో రమణయ్య, ఏవో తాతారావు, యూనిట్ అధికారులు బలరాం, చలపతి, నాగులు, తారాచంద్, జయశ్రీ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య, ఆర్డీవో శివనారాయణరెడ్డి

ఐటీడీఏని ఏం చేయనున్నారు

ఈసారి జెండా పండుగ జరిగిన తీరుకు ఐటీడీఏలోని కొంతమంది సిబ్బంది నొచ్చుకున్నారు. ఐటీడీఏ ఉంటుందా? జిల్లా కేంద్రానికి తరలి పోతుందా అన్న నేపథ్యంలో జెండాను ఆర్డీవో ఎగురవేశారు. ఇన్‌ఛార్జి పీవో రాజీవ్‌గాంధీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కలెక్టర్‌గా ఉన్నందున రాలేకపోయారు. జేసీ, ఏపీవో జనరల్ రాకపోవడంతో డివిజన్ అధికారి జెండా పండుగను దగ్గరుండి జరిపించారు.

CLASSIFIEDS

BUSINESS SERVICES

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 90302 18788.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 85278.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

EDUCATION

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

ఈనాడు హైవే ఖమ్మం వద్ద కమర్షియల్ 500 గ॥ 1000 గ॥ ప్లాట్లు హాస్పటల్స్ ఫంక్షన్ హాల్స్, కాలేజీ, స్కూల్స్‌కు పనికివచ్చే స్థలము గ॥ 9200/- Devt. ఎక్స్‌ట్రా, నోఏజెంట్స్, 76720 75007 లోన్.

JOBS

Wanted freshers (Male), Age 18 to 28 yrs, Qly: Inter above, free accomedation. Earn 10000 to 12000. Cont: 7075823966.

Job Opportunity in MNC's Company Khammam Males Age: 18-28, Earnings 8000-15000/- Qly: 10th, Inter, Any Degree, Free Accomm ✆ 96526 05828.

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Nr. Petrol Pump, HNK. 9032695333.

రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు M.M's-10 no's, D.M's-5 no's, A.M's-5 no's కావలెను. Sal: 15,000-24,000 PM + ఇన్‌సెంటివ్స్ కలవు. రియల్‌ఎస్టేట్ అనుభవం ఉండి, టీమ్‌తో సంప్ర॥ వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. Rtd., VRS, ఇన్సూరెన్స్, ఏజెంట్స్, గృహిణులు P/T, F/T వారు కూడా సంప్ర॥. సెల్ 9951997435, 8522997378

Velocity Networks నందు పనిచేయుటకు *Tele Caller*, కలెక్షన్, సేల్స్ మార్కెటింగ్, *Technitations* కావలెను. *Cont: 7799978000, 8886661780*

ఖమ్మంలోని ఆఫీసునందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జ్, మేనేజర్స్, అకౌంటెంట్, క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. ఖమ్మం, సెల్: 9491890516

సెక్యూరిటీ గార్డ్స్: జీతం: 11,600/- 12 గం. డ్యూటీ. కోదాడ దగ్గర, సిమెంట్ ఫ్యాక్టరీలో వెంటనే కావలెను. ఫ్రీ రూం, క్యాంటీన్ సదుపాయం, నో ఫీ. ✆ 80995 93593, 93469 73791.

కొత్తగూడెంలో హైస్కూలు నందు పనిచేయుటకు స్టడీ హవర్స్ టీచర్స్ మరియు హిందీ టీచర్ కావలెను. సంప్ర: *9963666494*

భారతి క్రాప్‌కేర్ కంపెనీలో విలేజ్ - విలేజ్ డైరెక్ట్ మార్కెటింగ్ చేయుటకు యువతి / యువకులు కావలెను. జీతం: 9-15 వేలు, వసతి కల్పించబడను. ఖమ్మం, Cell:7674087828, 9963981185

Required Experienced Computer Graduates with Work Experience to work in Khammam for Office Administration. Please call 09440100190

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టి+బో 9000/- సం: 9493609403

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

800 మెగావాట్ల విద్యుత్తు ప్లాంటు ఏర్పాటుకు ప్రయత్నాలు

స్వాతంత్ర్య వేడుకల్లో సింగరేణి సీఎండీ

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రగతిలో సింగరేణి సంస్థ వెలుగులు నింపేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఉద్ఘాటించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి ప్రకాశం మైదానంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా కొనసాగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర బొగ్గు అవసరాలను తీర్చడంతోపాటు 1200 మెగావాట్లను సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం ద్వారా అందిస్తోందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లో సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం నెలవారీ ప్లాంటు లోడ్ ఫ్యాక్టర్(పీఎల్ఎఫ్) సాధించడంలో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలుస్తోందన్నారు. రెండు 600ల మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్లతో తొమ్మిది నెలల కాలంలో వంద శాతం పీఎల్ఎఫ్ సాధించి రికార్డు నెలకొల్పిందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం ద్వారా ఇప్పటికే 7వేల మిలియన్ యూనిట్ల విద్యుత్తును అందించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరో 800 మెగావాట్ల ప్లాంటు ఏర్పాటుకు ఆదేశించడంతో అందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పర్యావరణ హితంగా సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. అతి త్వరలో సింగరేణిలో కొన్ని ఏరియాల్లో 50 నుంచి 100 మెగావాట్ల సామర్థ్యం ఉన్న సౌర ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా 2015లో 40 లక్షలు, 2016లో కోటి మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ ఏడాది సైతం కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో ఇప్పటికే 67 లక్షల మొక్కలు నాటి సింగరేణి కాలరీస్ సంస్థలో కొత్త చరిత్రను సృష్టించామన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బొగ్గు పరిశ్రమల్లో 15రోజులపాటు స్వచ్ఛ పక్వాడ అమలు చేయనున్నట్లు తెలిపారు.



వేడుకల్లో ప్రసంగిస్తున్న సింగరేణి సీఎండీ శ్రీధర్

సామాన్యుడికి రాజ్యాంగ హక్కు అందించడం న్యాయస్థానాల బాధ్యత

ఖమ్మం న్యాయంవిభాగం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య భారతదేశంలో రాజ్యాంగం సామాన్యుడికి కల్పించిన హక్కు వారికి అందించడం న్యాయస్థానాల బాధ్యత అని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయస్థానాల సముదాయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం న్యాయమూర్తి ప్రసంగిస్తూ హక్కుల కోసం పోరాడుతన్న సామాన్యుడి అంతిమ గమ్యం న్యాయస్థానాలేనని, ఈ నమ్మకాన్ని న్యాయవ్యవస్థ నిలబెట్టుకోవాలన్నారు. వ్యవస్థలో సమస్యలు, సంఘర్షణ వాంఛనీయమని వాటిద్వారానే పరిణితి వస్తుందన్నారు. సత్వర న్యాయం సమర్థంగా అందించే క్రమంలో అంతర్గత సమస్యలు అడ్డు కాకూడదన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై పోరాడి మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్నామని జిల్లా బార్ అధ్యక్షుడు పి.పట్టాభి అన్నారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్టుల్లో ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. తద్వార ఉద్యోగులపై పని బారం తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు జిల్లా జడ్జి ఎం.లక్ష్మణ్, అదనపు జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత బహుమతులు ప్రదానం చేశారు. భారతదేశంలో ఆదివాసి గిరిజన బిడ్డ మొట్టమొదటిసారి ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం పొందిన న్యాయవాది ఆదివాసి మహిళ ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె అనురాధను సన్మానించారు. ఆమెకు జ్ఞాపికను జిల్లాజడ్జి బహూకరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు లలిత కుమారి, ఎం. వెంకటరమణ, అపర్ణాదేవి, రెహెనా, ప్రభుత్వ న్యాయవాది కాటంనేని రమేష్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



జెండాకు వందనం చేస్తున్న న్యాయమూర్తి, తదితరులు



స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ బాలసాని, పోట్ల

మంత్రి తుమ్మలకు ఘనస్వాగతం

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఇటీవల అస్వస్థతకు గురైన అనంతరం మంగళవారం ఖమ్మం వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే మదన్‌లాల్, మేయర్ డాక్టర్ పాపాలాల్, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, తెరాస జిల్లా పార్టీ అధ్యక్షుడు బుడాన్‌బేగ్, నగర అధ్యక్షుడు కె.మురళి, నాయకులు పి.నాగేశ్వరరావు, బి.నాగాచంద్రారెడ్డి, ఏ.వెంకటరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, మహిళా నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీస్‌పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడనుంచి పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆఫీసర్స్ అతిథి గృహంలో సత్తుపల్లి నుంచి వచ్చిన నాయకులను కలిశారు. జాతీయ రహదారి వల్ల కొన్ని సమస్యలున్నాయని, దానిని మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా, దానికి మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. దీనికి ముందు ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎన్నారై జాగృతి సేవలను విస్తృతం చేస్తాం: బిందులత

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎన్నారైల సహకారంతో జాగృతి సేవలను విస్తృతం చేస్తామని ఎన్నారై జాగృతి అమెరికా సలహాదారు చీదెళ్ల బిందులత తెలిపారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం రఘునాథపాలెం మండలంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను ఆమె సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత పిలుపు మేరకు అమెరికాలో ఉంటున్న తాను ఎన్నారై తరపున జాగృతిలో చేరడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను అధ్యయనం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా రఘునాథపాలెం తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌లను కలిసి ఎన్నారై ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. ఇక్కడ ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాదు లుంబినీ పార్కు తరహాలో ఖమ్మంలో పార్కు ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాగృతి అధికార ప్రతినిధి బాణోతు రాంబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిందులత

డాక్టర్ విజయ్‌కుమార్‌కు ప్రముఖుల నివాళి

కొత్తగూడెం రామవరం, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా కట్టంగూర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తగూడెం పట్టణ వైద్యుడు మద్దికాయల విజయ్‌కుమార్, డాక్టర్ ఝాన్సీ తల్లి సావిత్రిబాయి మృతదేహాలను మంగళవారం తెల్లవారుజామున కొత్తగూడెంలోని వారి స్వగృహానికి తీసుకొచ్చారు. వారి మృతదేహాలను కొత్తగూడెం శాసనసభ్యుడు జలగం వెంకటరావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్యలతో పాటు ఐఎంఏ బాధ్యులు, రాజకీయ ప్రముఖులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బంధుమిత్రులు సందర్శించి నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆస్ట్రేలియా నుంచి మృతుల బంధువులు రావాల్సి ఉన్నందున వారు వచ్చిన తర్వాతే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సన్నిహితులు తెలిపారు. వరంగల్ నుంచి వచ్చిన ఎంసీపీఐ(యూ) బాధ్యులు విజయ్‌కుమార్ మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి, నివాళులు అర్పించినట్లు బంధువులు తెలిపారు.


మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న జలగం వెంకటరావు

అపస్మారక స్థితిలో డాక్టర్ ఝాన్సీలక్ష్మి

కట్టంగూరు, న్యూస్‌టుడే: శుభకార్యానికి వెళ్తూ నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం స్టేజీ వద్ద సోమవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ ఝాన్సీలక్ష్మి హైదరాబాద్ కామినేని ఆసుపత్రిలో వెంటిలేటర్ ద్వారా చికిత్స అందిస్తున్నారని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వారి కుటుంబ సన్నిహితుడు తెలిపారు. ఝాన్సీలక్ష్మి భర్త, తల్లి విజయ్‌కుమార్, సావిత్రిబాయి మృతదేహాలను సోమవారం రాత్రి కొత్తగూడెంలోని హర్ష మెటర్నిటి, జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆస్ట్రేలియాలో ఉన్న విజయ్‌కుమార్ సోదరి రాగానే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కాలు విరిగిన శోభను నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రి నుంచి సోమవారం రాత్రి కొత్తగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఝాన్సీలక్ష్మి స్పృహలోకి రాకపోవడంతో, తన భర్త, తల్లిని రోడ్డు ప్రమాదం పొట్టనబెట్టుకుందనే సమాచారం ఆమెకు తెలియలేదు.

డ్రైవర్ పరారీలో.. రోడ్డు ప్రమాదానికి కారణమైన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సీఐ విశ్వప్రసాద్ తెలిపారు. ప్రమాదానికి గురైన కారు, ట్యాంకర్‌ను స్టేషన్‌కు తరలించారు.


హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఝాన్సీలక్ష్మి

మానేరు జలాశయంలో పడి వ్యక్తి మృతి

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు చింతకుంట శివారులోని దిగువ మానేరు జలాశయంలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. కొత్తపల్లి ఠాణా ఎస్సై రమేష్ తెలిపిన వివరాల మేరకు.. కరీంనగర్‌లోని కాపువాడకు చెందిన ఎన్.వేణుగోపాల్(40) పాల్వంచలోని టీఎస్ జెన్‌కోలో డీఈగా పనిచేస్తున్నారు. మంగళవారం జలాశయం వద్దకు ఉదయపు నడకకు వెళ్లాడు. నడక పూర్తయిన తర్వాత కాళ్లు చేతులు శుభ్రం చేసుకునేందుకు బోటింగ్ ప్రాంతంలో నీళ్లలోకి దిగి లోతుకు జారిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడి తండ్రి రఘుపతిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఏన్కూరు, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం అర్ధరాత్రి ఏన్కూరు పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీసులు రాత్రి గస్తీలో ఉన్న సమయంలో కొణిజర్ల మండలం అంజనాపురం నుంచి జూలూరుపాడు వెళ్తున్న బొలేరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. రేషన్ బియ్యం పట్టుపడటంతో వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై తోట నాగరాజు పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించారు.

మహిళ మృతిపై కేసు నమోదు

సుజాతనగర్, న్యూస్‌టుడే: సోమవారం విద్యుదాఘాతానికి గురైన అరుణ(30) మృతిపై కేసు నమోదు చేసినట్లు సుజాతనగర్ పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని సింగభూపాలెం గ్రామానికి చెందిన అరుణ సోమవారం రాత్రి బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప దండెంకు విద్యుత్ సరఫరా అయ్యి మృతి చెందిన విషయం విధితమే. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం 174 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు రమణయ్య సస్పెన్షన్

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా బోనకల్లు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రమణయ్యను సస్పెండ్ చేశారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.విజయలక్ష్మిబాయి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే పాఠశాలలోని బాలికలను లైంగికంగా వేధించటం, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు ఉన్నతాధికారులు ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆయన ప్రవర్తన గురించి గతంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపి రమణయ్యపై చర్య తీసుకున్నారు.

గుట్కా దుకాణాలపై పోలీసుల దాడులు

ములకలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ములకలపల్లి, జగన్నాథపురం గ్రామాలలో గుట్కాలు విక్రయిస్తున్న దుకాణాలపై మంగళవారం స్థానిక ఎస్సై రవిందర్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. అనంతరం ఎస్సై రవిందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ములకలపల్లి, జగన్నాథపురం కేంద్రాలలో అక్రమంగా గుట్కా, ఖైనీ, అంబర్ ప్యాకెట్లు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ములకలపల్లి, జగాన్నాథపురం గ్రామాలకు చెందిన ఓబులశెట్టి ప్రదీప్, ఒంటిపల్లి సత్యప్రసాద్, సముద్రాల నాగేశ్వరరావుల కిరాణా దుకాణాలలో రూ. 80వేల విలువ చేసే 16,500 గుట్కా ప్యాకెట్లు పట్టుబడ్డాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


గుట్కా విక్రయదారులను అదుపులోకి తీసుకున్న ఎస్సై రవిందర్

హమాలీ కార్మికులకు చట్ట భద్రత కల్పించాలి: ఇఫ్టూ


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.కె.మదార్

ఇల్లెందు పట్టణం, న్యూస్‌టుడే: అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలీల కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేసి చట్ట భద్రత కల్పించాలని హమాలీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె.మదార్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఇఫ్టూ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు పి.లింగయ్య అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడంతో వారికి ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రమాదాలు జరిగినా ఎటువంటి వైద్య సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు పింఛన్ సదుపాయం, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయాలు కల్పించాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. హమాలీల సమస్యల పరిష్కారానికి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఈ నెల 21, 22, 23వ తేదీలలో ఇఫ్టూ ఆధ్వర్యంలో ప్రదర్శనలు, ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు బోడ మంచా, ఎస్.కె. జానిమియా, మాలోతు సూర్య పాల్గొన్నారు.

108 వాహనంలో గర్భిణి ప్రసవం

లక్ష్మీదేవిపల్లి, న్యూస్‌టుడే: 108 వాహనంలో ఓ గిరిజన మహిళను చికిత్స కోసం తరలిస్తుండగా మార్గం మధ్యలో మగబిడ్డకు జన్మనిచ్చిన ఘటన మంగళవారం మైలారంలో చోటు చేసుకుంది. 108 సిబ్బంది వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం తుమ్మలగూడెంకు చెందిన కుంజా ప్రభావతి(20)కి నెలలు నిండడంతో మంగళవారం కాన్పు కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో మైలారం గ్రామ శివారులో ఆమె 108 వాహనంలోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. వెంటనే తల్లిబిడ్డలను 108 సిబ్బంది మాధవరావు, సాయికృష్ణ దగ్గరలోని రేగళ్ల పీహెచ్‌సీకి తరలించి మెరుగైన సేవలను అందించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.


ప్రసవించిన బిడ్డతో ప్రభావతి

చదువును వదులుకోలేక తనువు చాలించి...

★ యువతి ఆత్మహత్య

వాజేడు, న్యూస్‌టుడే: చదువంటే ఆ యువతికి ఎనలేని ఇష్టం.. చదువుకోవాలని ఉన్నా కుటుంబంలోని ఆర్థిక ఇబ్బందులతో కష్టం.. తండ్రి లేడు.. అక్కకు ఈ ఏడాది జూన్‌లో పెళ్లి చేశారు. పెళ్లికి చేసిన అప్పులే తీరలేదు.. కుటుంబం గడవాలంటే కూలి పనులు చేసుకోవాల్సిందే.. చదువుకుంటానమ్మా అంటే ఈ ఏడాది అమ్మ వద్దంది.. చదువును వదులుకోలేక పుస్తకాలపై మమకారాన్ని చంపుకోలేక యువతి తనువు చాలించిన సంఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండలం కృష్ణాపురం గ్రామంలో తీరని విషాదాన్ని నింపింది. పేరూరు ఎస్సై శివ ప్రసాద్ కథనం మేరకు... కృష్ణాపురం గ్రామానికి చెందిన సప్కా రత్నమ్మకు ఇద్దరు కూతుళ్లు. పిల్లల చిన్నతనంలోనే భర్త మృతి చెందాడు. ఇద్దరు కూతుళ్లలో పెద్దామెకు నెలన్నర కిందట పెళ్లి చేశారు. చిన్నకూతురు సప్కా పుష్ప(18) ఈ ఏడాది ఇంటర్ పూర్తి చేసింది. ఏటూరు నాగారంలో డిగ్రీ చదువుతానంటూ తల్లిని ఒప్పించేందుకు శతవిధాలా ప్రయత్నించింది. ఆర్థిక ఇబ్బందులతో చదివించేందుకు తల్లి నిరాకరించింది. అక్క పెళ్లికి చేసిన అప్పులు తీర్చిన తరువాత వచ్చే ఏడాది చదువుకునేందుకు పంపిస్తానంటూ కూతురికి తల్లి నచ్చజెప్పింది. చదువుకు దూరమయ్యాననే బాధతో ఇష్టం లేకపోయినా తల్లితో కలిసి కూలి పనులకు వెళ్లసాగింది. చదువుకోవాలనే మమకారాన్ని చంపుకోలేక, తల్లి మాటను పాటించలేక సోమవారం సాయంత్రం పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. బంధువులు గుర్తించి ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నిస్తుండగానే మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి తల్లి రత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


విగతజీవిగా పుష్ప

స్వాతంత్ర్య వేడుకల్లో నిర్వాసితుల ఆందోళన

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: గత మూడు రోజులుగా తమకు న్యాయం చేయాలంటూ కొత్తగూడెంలోని ధర్నాచౌక్ వద్ద నిరాహార దీక్షలు చేస్తున్న ఇల్లెందు ఓసీ గిరిజన నిర్వాసితులు మంగళవారం ప్రకాశం మైదానంలో కొనసాగుతున్న స్వాతంత్ర్య వేడుకల్లో ఆందోళకు దిగారు. పతాకావిష్కరణ జరిగిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుండగా ప్లకార్డులు చేతబూని ఆందోళనకారులు ఒక్కసారిగా అధికారుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలోకి చొరబడ్డారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సీఎండీ రావాలి.. మాకు న్యాయం చేయాలి.. నిర్వాసితులను ఆదుకోవాలంటూ కేకలు వేయడంతో అక్కడే ఉన్న ఒకటో పట్టణ ఎస్సై తిరుపతి, ఎస్అండ్‌పీఎస్ సభ్యులంతా వారి వద్దకు వెళ్లి అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య తోపులాట చోటుచేసుకుంది. గిరిజన నిర్వాసితులు ఎంత కాలం మేము నిరీక్షించాలి. మాకు న్యాయం చేయడానికి సింగరేణి యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందంటూ వాదనకు దిగారు. సింగరేణి అధికారులు ఆనందరావు వారితో మాట్లాడేందుకు ప్రయత్నించినా నినాదాలు ఆపకపోవడంతో పవిత్రన్‌కుమార్(డైరెక్టర్ ఫైనాన్స్) ఆందోళనకారుల వద్దకు వచ్చి నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. వేడుకల్లో ఆందోళన సరికాదంటూ బుజ్జగించే ప్రయత్నం చేశారు. అయినా ఆందోళనకారులు ప్రతివాదనకు దిగారు. వారి సమస్యలను శాంతియుతంగా చెబితే పరిష్కారానికి పరిశీలిస్తామంటూ అధికారులు చెప్పినప్పటికీ సీఎండీ స్వయంగా వచ్చి హామీ ఇవ్వాలంటూ పట్టుబట్టారు. ఘర్షణ వాతావరణం తీవ్రస్థాయికి చేరుకోవడంతో సీఐ అజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన శ్రుతిమించకుండా అడ్డుకున్నారు. పట్టువీడకుండా ఆందోళనకారులు మైదానంలోని గ్యాలరీలోనే బైఠాయించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం అధికారులు వెళ్తుండగా వాహనాలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సెక్యూరిటీ సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.


నిర్వాసితులను అడ్డుకుంటున్న పోలీసు, సింగరేణి అధికారులు


కొత్తగూడెం పట్టణం: ప్రకాశం మైదానంలో శారదాకుటీర్ విద్యార్థుల నృత్య ప్రదర్శన


భద్రాచలం ఐటీడీఏలో జాతీయ జెండా గొప్పదనాన్ని చాటుతున్న విద్యార్థులు


కొత్తగూడెం: సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన


కొత్తగూడెం: ఐటీడీఏ శకటం ఎదుట కొమ్ము నృత్య ప్రదర్శన


కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఆకట్టుకున్న నృత్య రూపకం

జనగణమన పరవశం

ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకలు

కొత్తగూడెంలో మంత్రి పద్మారావు, ఖమ్మంలో తుమ్మల జెండావిష్కరణ

సంబురాలు అంబరాన్నంటాయి. మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రతి మదినిండా దేశభక్తి భావం పెల్లుబికింది. 'భారత్ మాతాకీ జై.. వందే మాతరం' అంటూ నినాదాలు వాడవాడలా మార్మోగాయి. అన్నిచోట్లా జాతీయ భావం తొణికిసలాడింది. ఏడు పదులు పూర్తి చేసుకున్న స్వతంత్ర భారతం, మరింత ప్రగతి పథంలో పయనించేలా చేస్తామని నేతలు ప్రతినబూనారు. విద్యాలయాల్లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానం, ఖమ్మం నగరంలో పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను కట్టిపడేశాయి. నృత్య రూపంలో వారిచ్చిన సందేశం ఆలోచింపజేసింది. స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఉభయ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, పరిశ్రమలు, పార్టీ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే


కొత్తగూడెం: ఓపెన్ టాప్ జీపుపై మంత్రి పద్మారావు, కలెక్టర్, ఎస్పీ


జెండావందనంలో భారజల ప్లాంటు జీఎం జితేంద్ర శ్రీవాత్సవ


వైరా: క్యాంపు కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ తదితరులు


తల్లాడలో జెండావిష్కరణ చేస్తున్న పిడమర్తి రవి


ఖమ్మం: బాలాజీనగర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన


కూసుమంచి: పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో జాతీయ నాయకుల వేషధారణ


జిల్లా అభివృద్ధి నివేదికను పరిశీలిస్తున్న మంత్రి పద్మారావు, వేదికపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ, ఎస్పీ అంబర్ కిశోర్‌ఝా, ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పులి గీత


భద్రాచలం ఐటీడీఏలో మూడు రంగుల జెండా చేతపట్టిన విద్యార్థిని


కొత్తగూడెం పట్టణం: ఎస్ఆర్‌డీజీ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రదర్శన




కొత్తగూడెం: జాతీయ జెండా, గాంధీ వేషధారణలో గౌతం మోడల్ స్కూల్ విద్యార్థులు



చింతకాని మండలం రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలలో రంగుల దేశ చిత్రపటం


ఖమ్మంలో విద్యార్థిని అద్భుత విన్యాసం






ఖమ్మం పరేడ్ మైదానంలో కార్యక్రమాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే అజయ్, తాటి, మదన్‌లాల్, జడ్పీ అధ్యక్షురాలు కవిత, పిడమర్తి రవి, ఆర్జేసీ కృష్ణ, మేయర్ పాపాలాల్, బాలసాని తదితరులు


ఖమ్మం: జెండా వందనం చేస్తున్న జడ్పీ అధ్యక్షురాలు కవిత


ఖమ్మం: పరేడ్ మైదానంలో జీపుపై మంత్రి తుమ్మల, కలెక్టర్, సీపీ


ఐటీడీఏ శకటం ఎదుట కల్యాణలక్ష్మీ, విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించిన ప్రదర్శనలో యువతీ, యువకులు


ఖమ్మం: వైద్య ఆరోగ్య శాఖ శకటం


నేలకొండపల్లి: 226 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన


కొత్తగూడెం: జడ్పీఎస్ఎస్ ఆనందఖని పాఠశాల విద్యార్థినుల హంగామా


సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్‌ను తోడ్కొని వస్తున్న దృశ్యం


కొత్తగూడెం: వెదురు ఆకృతులను పరిశీలిస్తున్న మంత్రి


ఖమ్మం: ఆకట్టుకున్న జడ్పీహెచ్ఎస్ పొన్నెకల్ విద్యార్థుల విన్యాసం


ఇల్లెందు: సత్యనారాయణపాసీ కుటుంబాన్ని సన్మానిస్తున్న జీఎం తదితరులు


ఇల్లెందు: సీఈఆర్ క్లబ్ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న జీఎం, తదితరులు


ఇల్లెందు: పిరమిడ్ ప్రదర్శన నిర్వహిస్తున్న సింగరేణి పాఠశాల విద్యార్థులు


కొత్తగూడెం: కార్పొరేట్‌లో తెబొగకాసం నాయకులు

కార్మిక సంక్షేమంలో మనమే ఆదర్శం

★ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

కొత్తగూడెం పట్టణం, పోస్టాఫీస్ సెంటర్, న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమం విషయంలో సింగరేణి సంస్థ వెనుకాడే ప్రసక్తే ఉండదు.. కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు పూర్తిగా కట్టుబడి ఉంటాం.. అందుకోసం ఎంత ఖర్చునైనా భరించడానికి సిద్ధంగా ఉన్నాం.. సంస్థ పురోభివృద్ధి కార్మికుల సంక్షేమంతోనే ముడిపడి ఉంది. సమష్టి విజయాలు సాధించడంలో సింగరేణి సంస్థ మేటిగా నిలుస్తోంది. సంక్షేమం, పారిశ్రామిక శాంతిలో కోలిండియాకే ఆదర్శంగా సింగరేణి నిలుస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ అన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రకాశం మైదానంలో అట్టహాసంగా 71వ స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎండీ శ్రీధర్ ప్రసంగించారు. కోలిండియాలో లేని కొన్ని సంక్షేమ కార్యక్రమాలను సింగరేణి సంస్థ అమలు చేస్తుందన్నారు. ఆసుపత్రులలో ఆధునికీకరణను పెద్ద ఎత్తున చేపట్టడంలో భాగంగా ఆధునిక వైద్యపరికరాలు, యూనిట్లను సమకూర్చినట్లు చెప్పారు. ఈ ఏడాది సైతం 'మీ కోసం-మీ ఆరోగ్యం కోసం' కార్యక్రమంలో భాగంగా సూపర్‌స్పెషాలిటీ వైద్యశిబిరాలను నిర్వహించబోతున్నట్లు స్పష్టం చేశారు. 'మీ కోసం-మీ చెంతకు' కార్యక్రమంలో తీసుకున్న సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలను వెచ్చించినట్లు తెలిపారు. సింగరేణి సమీప గ్రామాల అభివృద్ధికి సామాజిక బాధ్యతగా రూ.20 కోట్లు కేటాయించి మౌలిక సదుపాయలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది సైతం సింగరేణి ఆణిముత్యాలు పథకం ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలను అన్ని ఏరియాల్లో చేపడుతున్నామన్నారు. గత ఏడాది సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులు 82 మంది పోలీసు శాఖలో ఉద్యోగాలు పొందిన విషయాన్ని ప్రస్తావించారు.

లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి

పెరుగుతున్న బొగ్గు అవసరాల రీత్యా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 660 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంలో సమష్టి స్ఫూర్తిని ఇనుమడింప చేయాలని సీఎండీ కోరారు. ప్రతీరోజు మొత్తం మీద రెండు లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. లక్ష్యాలను సాధించడంలో ప్రతీ గని, ఏరియా పోటీపడాలన్నారు. మరో అయిదేళ్ల కాలంలో దాదాపు 25 కొత్త గనులు ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. కొత్త గనులు ప్రారంభించాలంటే వాటికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి సమాయత్తం కావాలన్నారు. ఈ ఏడాది 2017-18లో అయిదు కొత్త గనుల నుంచి ఉత్పత్తిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చంద్రశేఖర్(డైరెక్టర్ ఆపరేషన్స్), పవిత్రన్‌కుమార్(డైరెక్టర్ ఫైనాన్స్), బి.భాస్కర్‌రావు(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), ఎం.మసూద్ ముజాహిద్ జీఎం(వెల్ఫేర్), దీక్షితులు డీజీఎం(పర్సనల్), చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎస్‌జీఎస్.శివప్రసాద్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కెంగర్ల మల్లయ్య, ఉపాధ్యక్షుడు ఆకునూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

★ దేశభక్తికి ప్రతీకగా నిలిచే సాంస్కృతిక కార్యక్రమాలు. జనగణమన గీతంతో ప్రకాశం మైదానంలో జనహృదయాలు పరవశించాయి. మంగళవారం దేశ స్వాతంత్ర్య వేడుకలు సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగాయి. సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమానికి ప్రకాశం మైదానంలో అట్టహాసంగా ఏర్పాట్లు చేపట్టారు. మువ్వన్నెల పతాకాన్ని ఛైర్మన్ ఎగురవేశారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో పెరేడ్ కనులవిందుగా సాగింది. ప్రత్యేక జీపుపై ఛైర్మన్ పెరేడ్‌ను పరిశీలించారు. సింగరేణి ఉన్నత పాఠశాల, భారత్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ ఈకే పాఠశాల, రవిబాలనికేతన్, శారదా విద్యాలయం, రాగా ఉన్నత పాఠశాల, సూర్యోదయ పబ్లిక్ స్కూల్, త్రివేణి, వివేకవర్ధని పాఠశాల, గౌతమ్ మోడల్ స్కూల్, శివశివాని టాలెంట్ స్కూల్, మానస వికాస్ పాఠశాల, సాయివిజ్ఞాన కేంద్రం, లిటిల్‌బర్డ్స్, సేయింట్‌మేరీస్ పాఠశాలలకు చెందిన మొత్తం 70 ప్లాటుమ్స్, కలర్‌పార్టీలు, స్కౌట్స్ నుంచి ఛైర్మన్ గౌరవ వందనం స్వీకరించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల నుంచి ఎంపికైన ఉత్తమ కార్మికులను ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలు అందజేశారు.

ఉత్తమ కార్మికులకు సన్మానం

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: సింగరేణి కాలరీస్ సంస్థలోని ఆయా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తిలో, విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించి ఉత్తమ కార్మికులుగా యాజమాన్యం ఎంపిక చేసింది. 11 ఏరియాల్లో ఎంపికైన ఉత్తమ కార్మికుల్లో కె.సంజీవరెడ్డి (హెడ్‌ఓవర్‌మెన్, భూపాలపల్లి), మచ్చా రామచంద్రారెడ్డి(ఈపీ ఆపరేటర్, ఆర్‌జీ-3), బసవపత్రి వెంకటేశ్వరరావు(ఈపీ ఆపరేటర్ ఆర్‌జీ-2), దేవరకొండ సోమశేఖర్(ఫిట్టర్, ఆర్‌జీ-1), కోరుట్ల యాదగిరి(ఈపీ ఆపరేటర్, బెల్లంపల్లి), పూల మోహన్‌రావు(సీనియర్ సర్దార్, మందమర్రి), గూడా శ్రీనివాస్(సీనియర్ ఆపరేటర్, ఎస్‌ఆర్‌పీ), ఈసం శ్రీనివాస్ (ఈపీ ఆపరేటర్, మణుగూరు), ఎస్.యోగానందరాజు(ఈపీ ఎలక్ట్రీషియన్, ఇల్లెందు), టీవైఎస్ ప్రసాద్(చేంజర్ మెకానికల్, కొత్తగూడెం), పొన్నెం వెంకటరమణ(సివిల్ డిపార్టుమెంట్)లను ఘనంగా సన్మానించారు.

సింగరేణి సమాచార సమన్వయకర్తకు సన్మానం

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏరియాలోని 21 ఇంక్లైన్ జీఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమాచార సమన్వయకర్త సత్యనారాయణపాసీ కుటుంబాన్ని జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ మంగళవారం జరిగిన వేడుకల్లో ప్రత్యేకంగా సత్కరించి జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సమాచారాన్ని అన్ని విధాల ప్రచారం చేస్తు సుదీర్ఘకాలంగా ఏరియాలో సేవలందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, పీఎం లక్ష్మీనారాయణ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు లింగాల జగన్నాథం, కె.సారయ్య పాల్గొన్నారు.

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకలు బొగ్గుట్టలో ఘనంగా జరిగాయి. తొలత జీఎం కార్యాలయంలో జెండాను ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. 21 ఇంక్లైన్, జేకేవోసీ, కేవోసీల్లో త్రివర్ణ పతాకాలను మేనేజర్లు, అధికారులు ఎగురవేశారు. అనంతరం జేకే కాలనీ సీఈఆర్ క్లబ్ ఏర్పాటు చేసిన వేడుకల్లో ముందుగా జీఎం, అధికారులు, యూనియన్ నాయకులు, కార్మికుల నడుమ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా నుంచి ఉత్తమ కార్మికులుగా ఎంపికైన 7 మంది కార్మికులను వారి కుటుంబాలను శాలువాలు, పూలదండలు, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ మహానుభావుల త్యాగ ఫలితమే ఈరోజు స్వాతంత్ర్య భారత్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు దేశ సమైక్యత, జాతీయ భావాలను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. జేకేవోసీలో ఉత్పాదకతలో ఏరియాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూనే, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం సింగరేణి పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు సరళాదేవి, ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, ఏజెంట్ బి. వెంకటేశ్వర్లు, సీఎంవోఏఐ అధ్యక్షుడు వేణుగోపాల్, పీఎం లక్ష్మీనారాయణ ఇతర అధికారులు శ్రీనివాస్‌రావు, నర్సింహారావు, మల్లయ్య, కృష్ణయ్య, రవికుమార్, రామకృష్ణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు లింగాల జగన్నాథం, కె.సారయ్య పాల్గొన్నారు.

కొత్తగూడెం రామవరం, న్యూస్‌టుడే: స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, దేశ ఆర్థికాభివృద్ధి చెందడానికి పారిశ్రామికాభివృద్ధిని సాధిస్తూ, జీవన ప్రమాణస్థాయిలను మెరుగుపరచుకుంటూ సాంకేతిక పరంగా వస్తున్న సవాళ్లను ఎదుర్కొంటూ సుస్థిరతకు అందరం కలిసి శ్రమించాలని సింగరేణి సీజీఎం కేవీ.రమణమూర్తి అన్నారు. మంగళవారం రుద్రంపూర్‌లోని ఆచార్య జయశంకర్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీజీఎం జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. ఎస్అండ్‌పీసీ, స్కౌట్స్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ.. పారిశ్రామిక అభివృద్ధికి ఆధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరించాల్సిన అవసరతను వివరించారు. కొద్ది రోజుల్లోనే జెవీఆర్‌ఓసీ 2 ఉపరితల గని, పెనగడప భూగర్భ గనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ నెల 16 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛ్ పక్వాడాలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఏరియాలో ఉత్తమ కార్మికులుగా ఎంపికయిన 9 మందితో పాటు ఉత్తమ ఎన్‌సీడబ్ల్యూఏ కార్మికునికి అభినందించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం షాలెంరాజు, పీవో నారాయణరావు, ఏజెంట్లు బైద్యా, జీపీ రావు, సీఎంవోఏఐ ప్రతినిధి కనకయ్య, నాగేశ్వరరావు, డీజీఎం క్వాలిటీ చంద్రకాంత్, డీజీఎం ఎఫ్అండ్‌ఏ పాండురంగారావు, తెబొగకాసం ఉపాధ్యక్షుడు సంగం చందర్, అధికారులు శ్రీనాథ్, కిరణ్‌బాబు, బుచ్చయ్య, సలీం, అశోక్, సంతోశ్, అనీల్, శ్రవణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఇల్లెందు: సింగరేణి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

పీవీకాలనీ (మణుగూరు) న్యూస్‌టుడే: మణుగూరు సింగరేణి ఏరియా గణులలో అధికారులు, కార్మికులు స్వాతంత్ర్య దినోత్సవ వేడకలను ఘణంగా నిర్వహించారు. ఏరియా ప్రధాన అధికారి కార్యాలయం నందు ప్రధాన అధికారి చిలుకూరి నర్సింహారావు పతాక ఆవిష్కరణ చేశారు. అదేవిదంగా ఓసి2 గనిలో నిర్వహించిన వేడుకలలో గని మేనేజర్ రాంబాబు పతాక ఆవిష్కరణ చేశారు. కరొండాపురం భూగర్భ గనిలో జరగిన వేడుకలలో ఇంఛార్జ్ మేనేజరు మధుబాబు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ వేడుకలలో అధికారులు, సపీతారం, చక్రవర్తి, శ్రీనివాస మూర్తి, శ్యాం సుందర్, లక్ష్మణ్, కార్మిక సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్పొరేట్‌లో..

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: సింగరేణి కార్పొరేట్‌లోని పలు విభాగాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు విభాగాలకు చెందిన అధికారులు కార్యాలయ ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు. వేడుకల సందర్భంగా సింగరేణి కళాశాలలో ఏర్పాటు చేసిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఆవరణలో జాతీయ పండుగను కొనసాగించారు. కార్పొరేట్ ప్రాంతాల్లో టీబీజీకేఎస్ నాయకులు జెండాలను ఎగురవేశారు.


కొత్తగూడెం: జాతీయ జెండాను ఎగురవేస్తున్న సీజీఎం రమణమూర్తి


పినపాక: కొండాపురం గనిలో త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న అధికారులు


కొత్తగూడెం: సింగరేణి ఏరియాల ఉత్తమ కార్మికులతో సీఎండీ, ఇతర విభాగాల అధికారులు

ప్రజలందరికీ పథకాలు.. నా అదృష్టం

- రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానమే నా ఆకాంక్ష
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఈనాడు, ఖమ్మం: ప్రభుత్వ పథకాలను ప్రజలందరి ముందుంచడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్వాంతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి తుమ్మల జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అభివృద్ధి, సంక్షేమ రంగంలో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా అగ్రగామిగా ఉండటం సంతోషకర పరిణామమన్నారు. ఇటీవల అనారోగ్యం బారినపడిన మంత్రి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసంగ పాఠం పూర్తిచేశారు. ప్రసంగ వివరాలు మంత్రి మాటల్లోనే..

హరిత రాష్ట్రంగా తెలంగాణను చూడాలని ముఖ్యమంత్రి ఆశయం, సీఎం సూచన మేరకు ఇప్పటి వరకు 5.46 కోట్ల మొక్కలను నాటడమే కాకుండా పరిరక్షణకు చర్యలు చేపట్టినందుకు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా.

రైతులను ఆదుకునేందుకు వచ్చే ఏడాది నుంచి ఎకరానికి రూ.నాలుగు వేలు ప్రభుత్వం సాయం అందజేస్తుంది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన శాస్త్రీయ విధానాలపై రైతులకు 'ఆత్మ' ఆధ్వర్యంలో శిక్షణ, సదస్సులు నిర్వహిస్తున్నాం. జిల్లాలో ఇప్పటివరకు రూ.1652.42 కోట్లు రుణమాఫీ చేయడమే కాకుండా పంట రుణాల నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని బ్యాంకర్లను కోరుతున్నాను.

సాదాబైనామా పట్టాల ప్రక్రియలో జిల్లాలో ఇప్పటివరకు 96 వేల మంది రైతులకు అనుభవదారుని పేరనే పట్టాలను అందించిన ఘనత మన జిల్లాకే దక్కింది.

★ రాష్ట్రం ఆవిర్భావం నుంచి పట్టణ ప్రాంతాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల నిరంతర విద్యుత్తును అందిస్తున్నాం. రబీ నుంచి రైతులకు 24 గంటల వ్యవసాయ ఉచిత విద్యుత్తును అందిస్తామని తెలియజేయడానికి ఎంతో గర్వపడుతున్నాం. సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన భద్రాద్రి పవర్ ప్లాంట్ తెలంగాణకు వెలుగునివ్వనుండటం మనకు గర్వకారణం.

★ సీతారామ ఎత్తిపోతల పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించుకున్నాం. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కల త్వరలోనే నెరవేరబోతోంది. భక్తరామదాసు ఎత్తిపోతల పథకం నిర్దేశించిన సమయానికి ముందే పదకొండు నెలల కాలంలోనే పూర్తి చేసి ముఖ్యమంత్రిచే ప్రారంభించి 70 వేల ఎకరాలకు సాగునీరు అందించడం ఆనందకరం. సాగర్ కాలువల ఆధునికీకరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. రూ.173 కోట్లతో 697 చెరువులను పునరుద్ధరించాం. .

ఆర్అండ్బీ: రహదారులు, భవనాల శాఖ ద్వారా జిల్లాకు అధిక ప్రాధాన్యం కల్పించాం. ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి పక్కా రోడ్లు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరసల రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు ఉండేలా మొత్తం 1713 కి.మీ. రహదారులు విస్తరణ పనులు చేపట్టాం. విస్తరణ, వంతెనల నిర్మాణానికి రూ.1,601 కోట్ల నిధులు కేటాయించాం. ప్రతి నియోజకవర్గానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఖమ్మం జిల్లాలో సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు 60 కి.మీ., కోదాడ నుంచి ఖమ్మం వరకు 40 కి.మీ, ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు 122 కి.మీటర్ల రోడ్లను ఎన్హెచ్లుగా మార్చాం. ఈ రహదారులకు రూ.1,700 కోట్ల విడుదలతో పనుల ప్రారంభానికి ఆదేశాలు జారీ చేయడమైంది.

రైల్వేలైన్: కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు రూ.704 కోట్లతో 53 కి.మీటర్ల రైల్వేలైను మంజూరు కాగా సర్వే పనులు జరుగుతున్నాయి. త్వరలో ముఖ్యమంత్రి పనులకు శంకుస్థాపన చేస్తారు.

వైద్యం: మెరుగైన వైద్యం అందించడానికి జిల్లా ఆసుపత్రిని నిమ్స్ తరహాలో అభివృద్ధి పరిచేందుకు నిర్ణయించాం. ఆ పనులు పురోగతిలో ఉన్నాయి. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణకు రూ.20 కోట్ల నిధులతో నిర్మించిన 150 పడకల నూతన కేంద్రాన్ని ఇటీవలే ప్రారంభించుకున్నాం. కేసీఆర్ కిట్ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 1,406 మంది మాతృమూర్తులకు లబ్ధి చేకూర్చాం.

విద్య: ఈ విద్యా సంవత్సరంలో 154 ప్రాథమిక పాఠశాలలో కొత్తగా ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతోంది. అన్ని పాఠశాలలో, కళాశాలలో మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాం. వచ్చే ఉగాది నుంచి మిషన్ భగీరథ సురక్షిత తాగునీరు ప్రతి ఇంటికి అందిస్తాం.

సంక్షేమం: ఎస్సీ విద్యార్థులకు మెస్ఛార్జీలు పెంచడమేకాక ఉపకార వేతనాలు, ఫీజు రీఎంబర్స్మెంటు, గుడుంబా బాధితులకు పునరావాసం, భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల భూమి కొనుగోలు పథకంలో మహిళల పేరునే భూ పంపిణీ చేయడం. మైనారిటీల సంక్షేమంలో భాగంగా 7 గురుకుల విద్యాలయాలను ప్రారంభించుకున్నాం. గిరిజన సంక్షేమంలో భాగంగా 7,366 మంది గిరిజనులకు రూ.4.14 కోట్లతో వివిధ పథకాల కింద లబ్ధి చేకూర్చాం.

మహిళా, శిశు అభివృద్ధి: మహిళాభివృద్ధి, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా బాలబాలికలకు పౌష్టికాహారం అందించడమే కాక గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యలక్ష్మి పథకాన్ని అందిస్తున్నాం.

షాదీముబారక్/కల్యాణలక్ష్మి: పేదింటి ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆర్థిక సాయం కింద రూ.75,116 అందిస్తూ వారి సంతోషంలో పాలుపంచుకుంటున్నాం. ఈ పథకం కింద ఇప్పటివరకు 3,309 మందికి రూ.17.15 కోట్లతో లబ్ధి సమకూరింది.

పింఛన్లు: ఒంటరి మహిళలకు చేయూత, నిరుపేద మహిళలకు డీఆర్డీఏ ద్వారా ప్రోత్సాహం, స్త్రీ నిధి రుణాల మంజూరు చేశాం.



కొత్తగూడెంలో మంగళవారం మంత్రి పద్మారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న జిల్లా అటవీ శాఖాధికారి రాంబాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి మహేశ్వర్, జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి, కొత్తగూడెం డీఎస్పీ సురేందర్‌రావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి దయానందస్వామి, గుండాల సీఐ టి.రవికుమార్



కొమరారం రేంజి సెక్షన్ ఆఫీస్ జి.రాంసింగ్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వేణుగోపాల్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫణికుమార్, అడిషనల్ పీపీ పురుషోత్తమరావు, కలెక్టరేట్ ఏఓ మస్తాన్‌రావు, షుకూర్, కొత్తగూడెం మూడో టౌన్ సీఐ, శ్రీనివాస్, కొత్తగూడెం టూటౌన్ సీఐ



డీపీఆర్ఓ శ్రీనివాస్, తహసీల్దార్ అశోకచక్రవర్తి, ఇంటిలిజెన్స్ సీఐ సత్యనారాయణరెడ్డి, భద్రాచలం ఎక్సైజ్ సీఐ జయశ్రీ, ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌రావు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, ఆర్‌బీఎస్‌కే కో-ఆర్డినేటర్ డాక్టర్ వినోద్



ఆర్ఎస్సై వెంకటప్పయ్యనాయుడు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై అబ్బయ్య, పినపాక మెడికల్ ఆఫీసర్ సుధీర్‌నాయక్, భద్రాచలం ఏరియా ఆసుపత్రి ప్రసూతి నిపుణురాలు డాక్టర్ భార్గవి, కె.ఎస్.ఎన్.మూర్తి, కొత్తగూడెం ఫారెస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్, డీఆర్‌డీఏ కొత్తగూడెం ఏపీడీ విజయ్‌చంద్ర

(ఎడమ నుంచి కుడికి) - కొత్తగూడెం కలెక్టరేట్, సంక్షేమ విభాగం



ముఖ్యమైన తేదీలు

- ★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- ★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేది: *11 సెప్టెంబరు*
- ★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ మొత్తం ఖాళీలు: 3562
- ★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:**
- ★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
- ★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
- ★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
- ★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
- ★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
- ★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- ★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేది: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✻ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
- ✻ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
- ✻ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

- ★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
- ★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేది: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ మొత్తం ఖాళీలు: 15.
- ★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
- ★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
- ★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
- ★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
- ★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
- ★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
- ★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
- ★ మెస్ సూపర్‌వైజర్ - 1.
- ★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

- ★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
- ★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
- ★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
- ★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
- ★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
- ★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
- ★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
- ★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
- ★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేది: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
- ★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
- ★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
- ★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
- ★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
- ★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
- ★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేది: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ప్రవేశాలు — యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
- ★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- ★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
- ★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
- ★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
- ★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ★ పరీక్ష తేది: 5 నవంబరు

★ చివరి తేది: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
- ★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
- ★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేది: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. $465.84 + 764.86 - 211.99 = ?$

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. $A \le R \le N = G \ge T > S$

Conclusions

I. A < S: Not True
II. A = S: Not True

(2-3):

$C > R \le E = T$
$R < Y;\ U \ge E$
$C > R < Y$
$Y > R \le E \le U$
$C > R \le E = T \le U$

2. Conclusions

I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):

$P \ge R = B \le S$
$C \le B > Z$
$P \ge R = B > Z$
$Z < R = B \le S$
$C \le B \le S$

4. Conclusions

I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$
$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$
$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$
$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$
$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.
9. C lives immediately above D's floor.
10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.
12. Harsh likes Pointer pen.
13. Harsh likes Fastrack watch.
14. Harsh likes Swift car.
15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left ↑Q ↑R ↑T ↑X ↑U ↑P ↑W ↑V ↑S Right

21. V sits seventh to the right of Q.
22. Q and S are seated at two extreme ends of the line.
23. Three persons - T, X and U - are seated between R and P.
24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.
25. Seventh from the left ⇒ W
Fifth from the right ⇒ U
P sits exactly between U and W.


(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.
N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.
Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.
S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.
M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.
28. P attended Seminar in Seoul on Friday.
29. The combination Thursday - O - Paris is correct.
30. R attended Seminar in New York on Monday.
M attended Seminar exactly between R and S.
P attended Seminar in Seoul on Friday.
31. The inference is definitely false. An example cannot support the inference.
32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.
33. Clearly, the inference is definitely true.
34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.
35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!



ఒకే ప్రశ్న




'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!



- వాడపల్లి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్టేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీల్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్దర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?

- కె. లావణ్య, కూచిపూడి



జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి. మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.


- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



బొమ్మలో ఉన్నవే

W

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Well, Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall ఒకే ప్రశ్న: ధన్వంతరి చిలిపి ప్రశ్న: టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! మొత్తం ఎన్ని: 16

సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి) చెరువుల అభివృద్ధి పనులు చేపట్టి రూ.308 కోట్లను ఖర్చు చేశాం. ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్సలెన్సీ అవార్డు మన జిల్లాకు రావడం చాలా సంతోషం. ఇది ప్రజలందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నాం.

★ **మిషన్ భగీరథ:** ఇంటింటికీ శుద్ధి చేసిన తాగునీటిని అందించే మిషన్ భగీరథను 2018 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం. జిల్లాలోని 1,313 గ్రామాలకు నీరందించేందుకు రూ.2,250 కోట్ల మంజూరు చేశాం.

★ **సీతారామ:** జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. రూ.7,926 కోట్లతో గోదావరి ఆధారిత ఈ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్ జిల్లాలోని 9.36 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నాం. ప్రాజెక్టు నిర్మాణానికి భూమిని ఇచ్చిన రైతులను ప్రత్యేకంగా అభినందనలు.

★ **డిజిటల్ విద్య:** జిల్లాలో 106 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి బోధన జరుగుతోంది. కొత్తగా ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, కరకగూడెం, భద్రాచలం, బూర్గంపాడులో కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేసి ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు బోధిస్తున్నాం. కేజీ నుంచి పీజీ ఉచిత విద్యలో భాగంగా పాత కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రముఖుల ప్రశంసలు పొందుతోంది. గుండుగులపల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను వారం రోజుల్లో ప్రారంభిస్తాం. పాల్వంచకు మరోటి మంజూరు చేశాం. గిరిజన గురుకుల రాష్ట్రస్థాయిలో మొదటి 4 ర్యాంకులు మన జిల్లా విద్యార్థులు సాధించడం గర్వంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో దమ్ముపేట మొదటి స్థానం సాధించినందుకు చాలా సంతోషం. ఎన్‌సీసీ భవన నిర్మాణాల కోసం చుంచుపల్లి మండలం పెనగడప రెవెన్యూ పరిధిలో 9.5 ఎకరాల భూమిని అప్పగించాం.

★ **హరితహారం:** ఈ ఏడాది జిల్లాలో ఒక కోటి 60 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు కోటి 10 లక్షల మొక్కలు నాటాం. ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తున్నాం. మొక్కల సంరక్షణకు ప్రత్యేకంగా 12 వేల మంది గ్రీన్ బ్రిగేడియర్లను నియమించాం.

★ **వైద్యం:** జిల్లాలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నిర్మించిన అదనపు 100 పడకల ఆసుపత్రి, ఐసీయూ యూనిట్, మణుగూరులో అత్యాధునిక వసతులతో నిర్మించిన అదనపు 100 పడకల ఆసుపత్రిలో ఆధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేశాం. జిల్లాలో 1,904 కేసీఆర్ కిట్లు పంపిణీ చేశాం.

★ **విద్యుత్తు:** ఉత్పాదనలో జిల్లా కేంద్ర బిందువుగా ఉంది. రాష్ట్రం ఏర్పడిన వెంటనే విద్యుత్ ఉత్పాదనలో స్వయం సమృద్ధి సాధించాలని భావించి మణుగూరు పట్టణానికి సమీపంలో జెన్‌కో ఆధ్వర్యంలో రూ.7290 కోట్లతో 1080 మెగావాట్ల సామర్థ్యం గల థర్మల్ విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి సంకల్పించాం. కేటీపీఎస్ 7వ యూనిట్‌లో చేపట్టిన 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి.

★ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల నిధుల ద్వారా చుంచుపల్లి మండలంలో ఐటీఐ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. ఈ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ప్రతి నెల రూ.3,500 ఉపకార వేతనాల ద్వారా అందిస్తాం.

★ గొర్రెల పెంపకం ద్వారా యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లాలో 135 ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలను ఏర్పాటుచేసి 11 వేల 649 మందిని సభ్యులుగా చేర్చాం. ఈ ఏడాది 5,524 గొర్రెల పంపిణీ లక్ష్యంకాగా ఇప్పటివరకు 1,134 యూనిట్లు పంపిణీ పూర్తయ్యింది.

★ ఉద్యానవన పంటలకు జిల్లా పెట్టింది పేరు. ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల కారణంగా జిల్లాలో 25082 ఎకరాల్లో రైతులు ఆయిల్‌పాం సాగు చేస్తూ ఎకరాకు 50 వేలు నికర ఆదాయం పొందుతున్నారు.

★ రైతులు పండించిన పంటలు నిల్వ చేసుకొని గిట్టుబాటు ధర వచ్చినప్పుడు విక్రయించుకునేందుకు వీలుగా 57,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల 13 గోదాముల నిర్మాణాలు చేపట్టాం.

★ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఎనిమిది రహదారుల నిర్మాణానికి రూ.420 కోట్ల మంజూరయ్యాయి.

★ మారుమూల గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ఎంతో కృషి చేస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.50.36 కోట్లతో 105 వివిధ రకాలైన భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయి.

★ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఎస్సీ ఎస్టీ ఆవాస ప్రాంతాల్లో రూ.34 కోట్లతో 799 సిమెంట్ రోడ్ల పనులు చేపట్టాం.

★ ట్రైకార్ పథకం కింద గిరిజనులకు 2,632 యూనిట్లు అందజేయడానికి రూ.29 కోట్ల 94 లక్షలు మంజూరు చేశాం.

★ ఆసరా పింఛన్ల ద్వారా గత నెల వరకు 1,02,499 మంది పింఛనుదారులకు రూ.11.58 కోట్ల చెల్లించాం. రాజీవ్ విద్యా దీవెన పథకం ద్వారా 1,160 విద్యార్థులకు రూ.38.85 కోట్లు చెల్లించాం.

★ దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకాలు, వివాహ ప్రోత్సాహకాలు అందించేందుకు నిర్ణయించాం. రూ.2.44 లక్షల విలువ చేసే వివిధ రకాలైన ఉపకరణాలను దివ్యాంగులకు అందజేసేందుకు ప్రతిపాదించాం.

★ జిల్లాలో 95 శాతం గుడుంబాను నియంత్రించాం. గుడుంబాను విక్రయిస్తూ జీవిస్తున్న ఎస్సీలు 112 మంది, ఎస్టీలు 92 మంది, బీసీలు 61 మంది, ఇతరులు 8 మందికి జీవనోపాధిని కల్పించేందుకు ఒక్కొక్కరికి రూ.2లక్షల విలువ చొప్పున మొత్తంగా రూ.5.46 కోట్ల ఉపాధి పథకాలు మంజూరుచేశాం. హరితహారంలో 369 చెరువు కట్టలపై రెండు లక్షల ఈత మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నాం.

★ కొత్తగూడెం పట్టణ ప్రజలు ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో తీసుకొచ్చి దరఖాస్తున్న చేసుకున్న 6,652 మంది దరఖాస్తులను పరిశీలించి అర్హులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందజేస్తాం. జీవో రావటానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే జలగం వెంకటరావును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.

★ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా అధికార యంత్రాంగానికి, సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు మంత్రి పద్మారావు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి రాజీవ్‌గాంధీ, జిల్లా ఎస్పీ అంబర్ కిశోర్ ఝా, కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంయుక్త కలెక్టర్ రాంకిషన్, డీఆర్వో ఎస్.కిరణ్‌కుమార్, పురపాలక ఛైర్‌పర్సన్ గీత, కొత్తగూడెం ఎంపీపీ కేస్లీ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వేడుకల్లో భాగంగా కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో వివిధ పాఠశాలల చిన్నారులు ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వర్ణభారతి హైస్కూల్ విద్యార్థులు, జడ్పీఎస్ఎస్ ఆనందఖని ఆంగ్ల మాధ్యమం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, భారత్ పబ్లిక్ స్కూల్, గౌతం మోడల్ స్కూల్, సెయింట్ మేరీస్ విద్యార్థులు పలు రకాల పాటలకు నృత్యాలు చేశారు. స్వాతంత్ర్య పోరాటాలను పాటల రూపంలో వివరిస్తూ చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సెయింట్ మేరీస్ విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తూ చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. మంత్రి టి.పద్మారావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ, జేసీ ఎం.రాంకిషన్, ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్య చిన్నారులు చేసిన నృత్యాలను ఆసక్తిగా తిలకించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు చిన్నారులు చేసిన నృత్యాలను తన సెల్‌ఫోన్‌లో చిత్రించారు.

ఆకట్టుకున్న శకటాలు

వేడుకల్లో జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. అటవీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఐటీడీఏ శకటం ఎదుట గిరిజన సంప్రదాయ నృత్యం కొమ్ము నృత్యంతో సాగగా, కళాకారులు ప్రభుత్వ శకటాల ముందు పాటలు పాడుతూ డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. పెళ్లికొడుకు, పెళ్లికూతురు వస్త్రధారణతో ఇద్దరు కల్యాణలక్ష్మి పథకం శకటం ముందు నడిచారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కేసీఆర్ కిట్లు పంపిణీకి సంబంధించిన శకటం ఆకట్టుకుంది.

స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి

వేడుకల్లో భాగంగా ప్రగతి మైదానంలో వివిధ శాఖల స్టాల్స్‌ను మంత్రి టి.పద్మారావు కలెక్టర్ రాజీవ్‌గాంధీ, జేసీ ఎం.రాంకిషన్, ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్యతో కలిసి సందర్శించారు. ప్రతి స్టాల్‌ను ఆసక్తిగా తిలకించారు. అధికారులు ఆయా స్టాల్స్ ప్రత్యేకతలను, ప్రభుత్వ పథకాల అమలు తీరును మంత్రికి వివరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి స్టాల్‌లో మంత్రికి వెదురుతో అల్లిన బుట్టలు బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించగా తనకు ఉచితంగా వద్దు అంటూ డబ్బులిచ్చారు. ఆయన బాటలోనే ఎస్పీ అంబర్ కిషోర్ ఝా కూడా డబ్బులిచ్చి వెదురు అలంకరణ వస్తువులను కొనుగోలు చేశారు.

లబ్ధిదారులకు రుణాలు, వాహనాల పంపిణీ

జిల్లాలో పలు శాఖల ద్వారా లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా వాహనాలను, రుణాలు అందించారు. ఒకరికి ట్రాక్టర్ అందజేయగా, కొందరికి ఆటోలు అందజేశారు. వికలాంగులకు ట్రై సైకిళ్లు అందించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: షుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహా విష్ణువును ఎలా పూజించాలి, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సర్లు సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30, రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్త్ & బ్యూటీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా. 09:00)
★ జీవనరేఖ - ఉమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
★ విహారి (మ.12:00, సా.6:30, రా. 10:00)
★ హెల్త్ డయాబెటిక్ (మ.1:30)
★ జీవనరేఖ హైల్త్ కేర్ - (మ.2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురములు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం, జానకి), మధ్యాహ్నం: 1-00: మాటినీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవెనింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో – మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, రీఫీ అండ్ వెజ్ రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8.00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: బెస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ పోర్క్ కర్రీ - గోవన్ క్యాపెన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోని బీఫ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలియ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బటర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్పూపర్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మవోడీష్ మస్టర్డ్ వెజిటబుల్స్ మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) – తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంతారావం, 06-30 ప్రార్థన సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ, 09-00 మంతారావం, 09-30 సుభీవవ (రిపీట్), 10-00 మంతారావం, 10-30 ఈటీవీ టాక్స్ (రిపీట్), 11-00 మంతారావం, 11-30 ఐడీ సంగతి (రిపీట్), మధ్యాహ్నం: 12-00 మంతారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 º, 02-00 సఖి, 02-30 మంతారావం, 02-35 సఖి, 03-00 మంతారావం, 03-30 సుభీవవ, సాయంత్రం: 04-00 మంతారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయం, పోడవరం, విశాఖ జిల్లా, 05-00 మంతారావం, 05-30 అంతర్యామి, 06-00 మంతారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 మంతారావం, 07-30 ఐడీ సంగతి, 08-00 ఈటీవీ 360 º, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 మంతారావం, 10-30 ఈటీవీ టాక్స్, 11-00 మంతారావం, 11-30 ఐడీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంతారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ, 09-00 మంతారావం, 09-30 ఈటీవీ టాక్స్ (రిపీట్), 10-00 మంతారావం, 10-30 సుభీవవ (రిపీట్), 11-00 మంతారావం, 11-30 ఐడీ సంగతి (రిపీట్), మధ్యాహ్నం: 12-00 మంతారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 º, 02-00 సఖి, 02-30 మంతారావం, 02-35 సఖి, 03-00 మంతారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం: 04-00 మంతారావం, 04-30 సుభీవవ, 05-00 మంతారావం, 05-30 అంతర్యామి, 06-00 మంతారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 మంతారావం, 07-30 ఐడీ సంగతి, 08-00 ఈటీవీ 360 º, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 మంతారావం, 10-30 ఈటీవీ టాక్స్, 11-00 మంతారావం, 11-30 ఐడీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భగవద్గీత, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - దామ్మోదర్ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆర్జిత్ శ్రీసూక్త, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలాస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహిళల్ని వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీప్రసన్నతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 08-00 మధురాలోకనం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసంబేహాలు, 05-00 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 మహిళల్ని, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజారే నందలాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

(Zee) **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడీ కిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ కిలాడీలు, 05-00 జై శ్రీకృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., 07-00, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్స్‌పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లక్ష్యం.

సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, కామెడీ

(maa) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 ధన పలం - ధన ఫలం, 08-30 పన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(GEMINI) **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

(HBO) **ఉదయం:** 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్: బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడీ బ్యాంక్స్ 2: డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరీ, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

అవును.. ఇవి స్నానఘట్టాలే!

బొమ్మ పలుకు

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి దర్శనం భక్తులకు పరమానందం కలిగిస్తుండగా స్నాన ఘట్టాల వాతావరణం మాత్రం రోత పుట్టిస్తోంది. గ్రామ పంచాయతీ సిబ్బంది స్నానఘట్టాల్లో కొంతభాగం మాత్రమే శుభ్రం చేసి చేతులు దులుపుకొంటుండగా దేవస్థానం అధికారులు కనీస పర్యవేక్షణ కూడా చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో రెండేళ్ల కిందట గోదావరి పుష్కరాల సమయంలో నిర్మించిన ఘాట్‌లు మాయమయ్యేలా ఇక్కడి పరిస్థితి తయారైంది. ఇటీవల వచ్చిన వరదకు కల్యాణ కట్టకు దిగువున ఉన్న ఘాట్ మునిగిపోయినప్పటికీ దీన్ని బాగు చేయలేదు. బురద మేటలేసి నడవడానికి వీలులేకుండా తయారైంది. ఒండ్రుమట్టి పేరుకుని ఎండలకు నెర్రలు బాసి పొలంలా మారింది. ఇటు వైపు ఘాట్ కనిపించడం లేదు. చిన్నపాటి వాన వచ్చినా ఈ బురద దిబ్బలు కరిగి ఇటువైపు తిరిగే వారు జారి కిందపడే ప్రమాదం పొంచి ఉంది. ఈ ప్రాంతంలో గతంలో వృధా నీటిని పంపించేందుకు ఏర్పాటు చేసిన కాలువ నిర్వహణ లోపంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్నానఘట్టాలను ఆధ్యాత్మిక చిరునామాగా మార్చాల్సి ఉంది. అద్దంలా మెరిసిపోయేలా చేయాల్సి ఉంది. ఇలాగే వదిలేస్తే వినాయక నిమజ్జనోత్సవాలలో ఇబ్బందులు తప్పవు.

భద్రాచలం, న్యూస్‌టుడే


మెట్లు ఇలా ఉంటే ఎలా నడవాలో మరి


స్నానఘట్టాల పైభాగంలో పేరుకుపోయిన బురద మేటలు


మెట్ల మీద..


స్నానాల రేవు పక్కనే దుర్వాసన వెదజల్లుతున్న కాలువ

ముగిసిన జాతీయ చదరంగం పోటీలు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ చదరంగం పోటీలు మంగళవారం ఖమ్మం కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ముగిశాయి. అయిదు రోజులు హోరాహోరీగా సాగిన పది రౌండ్ల పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు తలపడ్డారు. వీరిలో తెలంగాణ క్రీడాకారుడు ఎం.రవికుమార్ ఎనిమిదిన్నర పాయింట్లతో విజేతగా నిలిచాడు. విన్నర్ టైటిల్, ట్రోఫీతో పాటు రూ.20వేల నగదును రవికుమార్‌కు నిర్వాహకులు అందజేశారు. ఎనిమిది పాయింట్లు పొందిన షేక్ హర్ష్, షేక్ గౌస్, అరగొండ మోహన్, ద్వితీయ స్థానంలో నిలిచారు. వారు సాధించుకున్న పాయింట్ల క్రమంలో ఒక్కొక్కరికి రూ.15వేలు, పది వేలు, తొమ్మిది వేలు నగదు బహుమతులు అందజేశారు. వెంగల ప్రశాంత్, విశ్వనాథ్‌కన్నన్, డి.సుబ్రమణ్యాం ఏడున్నర పాయింట్లు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. క్రీడాకారులు సాధించిన స్థానాలకు అనుగుణంగా రూ.4 వేల నుంచి రూ.20వేల వరకు నగదు పురస్కారాలను నిర్వాహకులు అందజేశారు. ముగింపు కార్యక్రమంలో కేఎండీసీ కళాశాల ప్రిన్సిపల్ రమణారావు, అఖిల భారత చదరంగ సమాఖ్య సభ్యుడు అనంచిన్ని వెంకటేశ్వరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చదరంగ సంఘం సభ్యులు సైదులు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

ఎంఆర్ టీకాను తప్పక వేయించాలి

డీఎంహెచ్‌వో

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణ టీకాను తప్పనిసరిగా వేయించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి సూచించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఎంఆర్ టీకా ప్రచార బెలూన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు టీకాను అందించాలనే విషయాన్ని అవగాహన కల్పించేందుకు లయన్స్ క్లబ్ బృందం బెలూన్ ఏర్పాటు చేయడం ఎంతో మంచి ఆలోచన అని అన్నారు. కార్యక్రమంలో టీఎంటీ సమన్వయకర్త సీహెచ్‌వీ.శివప్రసాద్, రీజియన్ ఛైర్‌పర్సన్ అడపాల పార్వతి, శాంతయ్య, వీరభద్రం, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, కొత్తగూడెం క్లబ్ అధ్యక్షుడు కోనేరు పూర్ణచందర్ రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


బెలూన్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో దయానందస్వామి

గిరిజన నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

డైరెక్టర్(పా)ను కలిసిన నాయకులు

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితల గని గిరిజన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డైరెక్టర్(పా) పవిత్రన్‌కుమార్‌ను అవినీతి పోరాట సమితి నాయకులు మంగళవారం కొత్తగూడెంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం నాయకులు భూక్యా రవినాయక్, ఇస్లావత్ దీలిప్‌కుమార్ పేర్కొన్నారు. ఉపరితల గని విస్తరణలో చాలా మందికి పరిహారం అందలేదనీ, ఎంతో మంది నిర్వాసితులుగా మారి సర్వం కొల్పోయారని తెలియజేసినట్లు పేర్కొన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాలను కల్పించాలని కోరినట్లు తెలిపారు. సమస్యలపై సానుకూలంగా డైరెక్టర్(పా) స్పందించారని వారు పేర్కొన్నారు. కలిసిన వారిలో బండి రవీంద్ర, అజయ్, లఖాన్, మహేశ్ తదితరులున్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికి దక్కాలి

గౌతమీనగరం (అశ్వాపురం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఫలాలు అందరికి దక్కాలని భారజల ప్లాంటు జీఎం జితేంద్ర శ్రీవాత్సవ ఆకాంక్షించారు. గౌతమీనగరంలోని స్వరఝరి కళా ప్రాంగణంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారజల ప్లాంటు పలువురు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తుకు ముగిసిన గడువు

1330 యూనిట్లకు 19,640 దరఖాస్తులు ★ ఖమ్మం గ్రామీణం నుంచి అత్యధికంగా 1472 దరఖాస్తులు

ఖమ్మం సంక్షేమ విభాగం, న్యూస్‌టుడే: 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఖమ్మం జిల్లాలో రూ.20.06కోట్లతో 1330మందికి రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. దరఖాస్తు చేసుకునే గడువు మంగళవారంతో ముగిసింది. రుణాలకోసం ఆన్‌లైన్‌లో 19,640 మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలుత జులై ఆఖరు వరకు గడువు విధించినప్పటికీ అనేకమంది అభ్యర్థులకు అవసరమై కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు లేకపోవడంతో ఆగష్టు 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించారు. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఒక్కో యూనిట్‌కు 14మంది దరఖాస్తు చేసుకోవడంతో భారీపోటీ నెలకొనే అవకాశం ఉంది. అత్యధికంగా ఖమ్మం గ్రామీణ మండలానికి 1472 దరఖాస్తులు రాగా, అతి తక్కువగా మధిర నగరపంచాయతీకి 140 దరఖాస్తులు వచ్చాయి. బోనకల్‌కు 1085, చింతకానికి 954, ఏన్కూరుకు 223, కల్లూరు 1465, కామేపల్లి 197, ఖమ్మం గ్రామీణం 1472, ఖమ్మం నగర పాలకసంస్థకు 1428, కొణిజర్లకు 1167, మధిర గ్రామీణంకు 994, మధిర నగరపంచాయతీకి 140, ముదిగొండకు 1455, నేలకొండపల్లికి 779, పెనుబల్లికి 573, రఘునాథపాలెంకు 567, సత్తుపల్లి గ్రామీణంకు 694, సత్తుపల్లి నగరపంచాయతీకి 188, సింగరేణికి 294, తల్లాడకు 1141, తిరుమలాయపాలెంకు 460, వేంసూరుకు 870, వైరాకు 1103, ఎర్రుపాలెంకు 1414 దరఖాస్తులు వచ్చాయి.

భద్రాద్రి జిల్లాకు 6,653 దరఖాస్తులు

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఆళ్లపల్లి మండలానికి 46, అన్నపురెడ్డిపల్లికి 148, అశ్వాపురానికి 338, అశ్వారావుపేటకు 426, భద్రాచలంకు 217, బూర్గంపాడుకు 615, చంద్రుగొండకు 148, చర్లకు 205, చుంచుపల్లికి 370, దమ్మపేటకు 307, దుమ్ముగూడెంకు 90, గుండాలకు 52, జూలూరుపాడుకు 278, కరకగూడెంకు 62, కొత్తగూడెం గ్రామీణంకు 513, కొత్తగూడెం పురపాలకానికి 513, లక్ష్మీదేవిపల్లికి 222, మణుగూరు పురపాలకానికి 126, మణుగూరు గ్రామీణానికి 353, ముల్కలపల్లికి 106, పాల్వంచగ్రామీణంకు 292, పాల్వంచ పురపాలకానికి 261, పినపాకకు 199, సుజాతనగర్‌కు 256, టేకులపల్లికి 197, ఇల్లెందుకు 453, ఇల్లెందు పురపాలకానికి 157 దరఖాస్తులు వచ్చాయి.


మెప్మా కార్యాలయంలో దరఖాస్తులను సరిచూసుకుంటున్న అభ్యర్థులు